## మినీ టెక్స్‌టైల్స్ పార్క్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



16లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 11, నవంబర్, 2022 | 16 పేజీలు


# మావోల వేట




వెంకటాపురం, ప్రభాతవార్త:
పోలీస్ ఇన్ఫార్మర్లపైనే మావోయిస్టులు ప్రధానంగా గురిపెట్టారు. దండకారణ్యంలో మావోయిస్టు దళాల అడుగులు (కదలికలు) నిరంతరం పోలీసులకు చేరవేస్తూ ఉద్యమానికి ద్రోహం చేస్తున్న ద్రోహులను ఒక్కొక్కరినీ గుర్తించి ఖతం చేస్తున్నారు. గడిచిన ఏడాది కాలంగా మావోయిస్టులు సాగిస్తున్న వరుస హత్యలతో మన్యం ప్రాంతం నివురుగప్పిన నిప్పులా మారింది. పోలీసులకు సహకరించే వారికి శిక్ష తప్పదని హత్య ఘటన సమయంలో మావోయిస్టులు ఘాటైన హెచ్చరికలు చేస్తున్నారు. మావోయిస్టుల మాటల్లోని ఆంతర్యాన్ని అర్థం చేసుకున్న కొరియర్‌లు ఆచితూచి అడుగులు వేస్తున్నా పక్కా పథకం ప్రకారం పోలీస్ కొరియర్ వ్యవస్థను నిర్మూలనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారా అన్న సందేహం కలుగుతుంది.

2లో..

- ఇన్ఫార్మర్ల ఏరివేతే లక్ష్యంగా అడుగులు
- పోలీసులకు సహకరిస్తున్నాడనే నెపంతో సప్కాగోపాల్ అనే గిరిజనుడి హత్య
- కె.కొండాపురంలో ఘటన
- ఏడాది వ్యవధిలో ముగ్గురు హత్య
- వరుస హత్యలతో ఇన్ఫార్మర్లకు వణుకు
- టార్గెట్ నేతలు తస్మత్ జాగ్రత్త
- అప్రమత్తం చేసిన పోలీసులు

రాజ్యసభ సభ్యులు రవిచంద్ర గ్రానైట్లపై

# సోదాలు

- ఫెమా నిబంధనలు ఉల్లంఘించారని తనిఖీలు
- ప్రత్యేక ఐటీ, ఈడీ బృందాలు దాడులు
- హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో కలకలం



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:
రాజ్యసభ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త వద్దిరాజు రవిచంద్ర గ్రానైట్ల వ్యాపారాలపై ఏకకాలంలో ముమ్మరంగా వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు.

2లో..

# వాజేడు అభివృద్ధికి కృషి చేస్తా

ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల

2లో..



## సూరారంలో చిరుతపులి దాడి

రెండు గేదెలు మృతి

జఫర్గఢ్, ప్రభాతవార్త
మండలంలోని సూరారం గ్రామంలో చిరుతపులి కలవరం రేపుతోంది. బుధవారం రాత్రి గ్రామ శివారులోని కొట్టంలో కట్టేసిన రెండు గేదెలను చిరుతపులి చంపి మాంసాన్ని తిన్నదని గ్రామస్తులు తెలిపారు. అట్టి విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు తెలియజేయడంతో వెంటనే అక్కడికి చేరుకొని వాటి అడుగులను బట్టి చిరుతపులి అడుగులని ఫారెస్ట్ అధికారులు గుర్తించారన్నారు.



2లో..

## మున్సిపాల్టీ చుట్టూ బ్లాస్టింగ్‌లే

- 5కిలోమీటర్ల లోపే ఈ బాంబుల మోత





ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్
ప్రమాదకరమైనవి ఆపై అనుమతిలేనివి ఐనా ఎలాంటి ఇబ్బందీ లేకుండానే గుట్టలకు బాంబులు పెట్టి పేల్చివేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే బండలను పేల్చినా పట్టింపులేదు. చివరికి ఆభూమిని లేఅవుట్ లేకుండానే ప్లాట్లుచేసి అమ్మకాలు కొనసాగిస్తున్నా కిమ్మనరు జిల్లా అధికారులు, మున్సి పాల్టీ అధికారులు.

2లో..

# మావోయిస్టుల వేట

(మొదటి పేజీ తరువాయి..)

ఇరువురి మధ్య జరుగుతున్న పోరులో ఇలా బలి పశువులు ఎందరో అన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. మావోయిస్టు ప్రభావిత జిల్లాలలో మావోయిస్టుల అలజడి మొదలైంది. ఉద్యమ నేపథ్యంలో ఎదురౌతున్న సవాళ్లను అధికమించేందుకు అదును చూసి అడుగులు వేస్తున్నారు. పార్టీ విస్తరణలో భాగంగా తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పట్టు సాధించే క్రమంలో పోలీస్ కొరియర్‌ల రూపంలో వస్తున్న అడ్డంకులను ఒక్కొక్కటిని తొలగిస్తూ ముందుకు సాగుతున్నారా అన్న అనుమానం కలుగుతుంది. అందులో భాగంగా పోలీసులకు సహకరించే వారిని గుర్తించి అడ్డు తొలగించుకుంటున్నారన్న సందేహం కలుగుతుంది. తాజాగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన పస్కా గోపాల్(45)ను గురువారం రాత్రి సుమారు ఏడుగంటల సమయంలో హత్య చేసారు. సాయుధ మావోయిస్టులు మోటార్ వాహనంపై మజ్జూరు కొత్తపల్లి అటవి ప్రాంతం గూండా చర్ల వెంకటాపురం ప్రధాన రహదారి పక్కనే ఉన్న కొండాపురం గ్రామానికి వెళ్లే రహదారి పక్కన బైక్ పెట్టి నడుచుకుంటూ గ్రామంలోకి వెళ్లారు. గ్రామ శివారులో ఉన్న సప్కా గోపాల్ ఇంటికి వెళ్లి ఆయన్ను బయటకు పిలిచి ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. తనపై దాడి చేస్తున్న వారి నుండి తప్పించుకునేందుకు ఒక్కసారిగా వారిని గెంటివేసి అరుచుకుంటూ సమీపంలో ఉన్న సోదరుడి ఇంటికి పరుగులు తీసాడు. ఆయన్ను వెంబడిస్తూ మావోయిస్టు సభ్యులు పరుగెత్తారు. ఈ క్రమంలో దాడికి పాల్పడగా కుటుంబ సభ్యులు అడ్డుకోవాలని చూసారు. దీంతో మావోయిస్టులు రివాల్వర్(గన్) చూపించి కాల్చేస్తామని బెదిరించారు. దీంతో వారు అడ్డుతొలగ్గా గోపాల్‌పై ఛాతీపైన, వెనుక భాగంలో కత్తితో పొడిచి గొడ్డలితో తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు ప్రాణం పొయింది అని నిర్ధారించుకున్న మావోయిస్టులు లాల్ సలామ్ అంటూ నినాదాలు చేస్తూ అక్కడ నుండి వెళ్ళిపోయారు. హత్య ఘటన ప్రాంతంలో లేఖను సైతం విడుదల చేసారు. పోలీసులకు సహకరించే ఎటువంటి వారికైనా ప్రజాకోర్టులో శిక్ష తప్పదని పోలీసులు చూపించే ఆశలకు లోనై ప్రాణాలు పొగొట్టుకోవద్దని హెచ్చరికలు జారీచేసారు.

### టార్గెట్ కొరియర్స్

పోలీస్ ఇన్ ఫార్మర్‌లుగా వ్యవహరిస్తున్నారనే నెపంతో మావోయిస్టులు వరుస హత్యలకు పాల్పడుతున్నారు. మావోయిస్టు ఉద్యమానికి పోలీసులు ఇచ్చే డబ్బుకు వారి మాటలను నమ్మి ఉద్యమానికి ద్రోహం చేస్తున్నారని ఉద్యమానికి ద్రోహం చేసే వారికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గత 2020 అక్టోబర్ 11న ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన మాడూరి బీమేశ్వరరావు ఇన్ ఫార్మర్ నెపంతో హత్యచేసిన మావోయిస్టులు ఈ ఏడాది సూరవీడు మాజీ సర్పంచ్ కొర్సా రమేష్‌ను డిసెంబర్‌లో హత్య చేసారు. అనంతరం ఇన్ ఫార్మర్‌ల వ్యవహరిస్తున్నాడని జీవన్ అనే మాజీ మావోయిస్టుని కిడ్నాప్ చేసి మూడురోజుల అనంతరం ప్రజాకోర్టు నిర్వహించి క్షమాబిక్ష పెట్టి వదిలేసారు. వారం వ్యవదిలో కుర్నపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఇర్పా రామారావును ఆగస్టు 31న ఇన్‌ఫార్మర్ నెపంతో హత్యచేసారు. గత నెల అక్టోబర్ చివరి వారంలో మజ్జూరు కొత్తపల్లి గ్రామానికి చెందిన జాడి బసంత్‌ను హత్య చేసిన మావోలు తాజాగా గురువారం రాత్రి సప్కా గోపాల్‌కు అత్యంత దారుణంగా హత్య చేసారు.

### సప్కా గోపాల్ పోలీసు ఇన్‌ఫార్మర్ అందుకే హత్యచేసాం

### చర్ల శబరి ఏరియా కమిటీ పేరిట లేఖ

ప్రజాద్రోహిగా మారి గత కొంతకాలంగా పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నందు వల్లనే సప్కా గోపాల్‌ను హత్యచేశామని మావోయిస్టు చర్ల ఏరియా కమిటీ పేరిట హత్య జరిగిన ప్రాంతంలో లేఖను వదిలారు. పోలీసులిచ్చే డబ్బులకు ఆశపడి కొరియర్‌గా పని చేస్తున్నాడని పూర్తిగా పోలీసు కంట్రోల్‌లో ఉంటూ అటవీ ప్రాంత గ్రామాలకు వస్తూ పోతూ దళాల సమాచారం పోలీసులకు చేరవేస్తున్నాడని లేఖలో పేర్కొన్నారు.



### టార్గెట్ నేతలు తస్మాత్ జాగ్రత్త

మావోయిస్టు హిట్‌లిస్టులో ఉన్న అధికార పార్టీ నాయకులు కొందరు వ్యాపారులకు పోలీసులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసినట్లు తెలుస్తుంది. ములుగు, భద్రాద్రికొత్తగూడెంలోని అధికార పార్టీ నేతలను అలెర్ట్‌గా ఉండాలని రాత్రి సమయంలో ఏజెన్సీ ప్రాంతాన్ని వీడి మైదాన ప్రాంతాలలో తలదాచుకోవాలని సూచిస్తున్నారు. అయినా కొందరు నాయకులు పెడచెవిన పెట్టడంతో వారిపై నిఘా ఉంచి మరి అలర్ట్ చేస్తున్నట్లు తెలిసింది. ఇసుక కాంట్రాక్టర్‌లను టార్గెట్ చేయవచ్చన్న అనుమానంతో వారిని సైతం అప్రమత్తం చేసినట్లు వినికిడి. ఏజెన్సీ ప్రాంతంలో గల రెండు నెలల క్రమంలో చోటుచేసుకుంటున్న సంఘటనతో ఈ ప్రాంత ప్రజానీకంలో అలజడి నెలకొంది.

# వాజేడు అభివృద్ధికి కృషి చేస్తా

## ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల

**వాజేడు ప్రభాతవార్త:**

వాజేడు మండల అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం వాజేడు మండలంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు వాజేడు మండలంలోని ఛత్తీస్‌ఘడ్ బోర్డర్ నుండి భద్రాచలం వరకు వంతెనలు నిర్మాణాలు చేపట్టి రవాణా సౌకర్యాలు మెరుగు పరిచిన విషయాన్ని గుర్తు చేశారు. వాజేడు మండలం అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. మండలంలోని మోడీకుంట ప్రాజెక్టుకి నిధులు వారి అభిమానం అన్న తనకు ఇష్టమని అందుకే ఈ ప్రాంతం వారు ఆహ్వానించిన వెంటనే వచ్చినట్లు తెలిపారు. తను మంత్రిగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేయించానని ముఖ్యమంత్రి సహాయసహకారలతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని మాజీ మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రికి మండలంలో డిగ్రీ కళాశాల మంజూరు చెయ్యాలని పలువురు వినతిపత్రం అందజేశారు.



### మాజీ మంత్రి వెంట వందలాది వాహనాలతో కార్యకర్తలు

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ సమ్మేళనానికి వందలాది వాహనాలతో కార్యకర్తలు, నాయకులు భారీ కాన్వాయ్ వాజేడుకి రాగా స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్యామల శారదా, జెడ్పీటీసీ తల్లడి పుష్పలత, సర్పంచ్ తెల్లం బుల్లెశ్వరరావు, నాయకులు సాగి ప్రసాద్‌రాజు, కెవివియస్ఎన్ వర్మ, కళ్యాణ్ వర్మ, తల్లడి నానిబాబు, చెన్నం ఎల్లయ్య, మాజీ ఎంపిపి గొంది స్వరూప, మాజీ ఎంపిటిసి చెన్నం రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు రవిచంద్ర గ్రానైట్లపై సోదాలు

(మొదటి పేజీ తరువాయి..)

విదేవీ మారక ద్రవ్య నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారని నిబంధనలను పురస్కరించుకొని ప్రత్యేక ఐటీ,ఈడీ బృందాలు దాడులు చేశారు. హైదరాబాద్‌లోని వివిధ గ్రానైట్ సంస్థల కార్యాలయాలు, క్వారీల్లో సైతం వివరాలు సేకరించినట్లు సమాచారం. గురువారం ఉదయం కేంద్ర ఐటీ,ఈడీ బృందాలు వేరువేరుగా దర్యాప్తు సంస్థల పేరుతో నిర్వహించిన తనిఖీలు కలకలం సృష్టించాయి. టీఆర్ఎస్ ఎంపీ గాయత్రి రవిని టార్గెట్ చేసి ఆఫీస్‌లో ఐటీ,ఈడీ సోదాలు కొనసాగించారు.టీఆర్ఎస్ నేతల టార్గెట్‌గా గాయత్రి రవి ఆఫీస్‌లో గ్రానైట్ వ్యాపారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న అభియోగాలను పురస్కరించుకొని దాడులు చేశారు. 24 గంటల వ్యవధిలోనే వద్దిరాజు రవిచంద్ర వియంకుడు, మంత్రి గంగుల కమలాకర్ వ్యాపారాలపై దాడులు నిర్వహించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో ఉన్న ఈడీ, ఐటీ అధికారులు సమన్వయంతో తనిఖీలు చేశారు. గ్రానైట్ వ్యాపారంలో అక్రమాల లొసుగులు అందిన ఫిర్యాదులను పురస్కరించుకొని ఐటీ,ఈడీ అధికారులు సోదాలు చేశారు. ఫెమా నిబంధనలను పక్కదారి పట్టించారని జరుగుతున్న ప్రచారంలో ఎంత వరకు నిజమో కాని దాడులు మాత్రం పరంపరం కొనసాగాయి. దాడులు నిర్వహించిన సందర్భంగా కీలకమైన డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన రవిచంద్ర వ్యాపారాలపై కక్షపూరితంగా దాడులు జరిగాయని, కేంద్ర నిఘా సంస్థల వెనుక పెద్ద కుట్రే ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి తరుపున రవిచంద్ర ప్రచారం చేసిన తీరును పసిగట్టిన బీజేపీ కేంద్ర నిఘా సంస్థలను రంగంలోకి దించి దాడులు చేయించినట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి ఓటమిని సాకుగా తీసుకొని హుటాహుటిన ఐటీ దాడులు తెర వెనుక ఉండి చేయించారనే ప్రచారం జరుగుతోంది.ఉద్దేశ్యపూర్వకంగానే కేంద్రం ఈ దాడులు చేయించిదనే ప్రచారం జరుగుతున్ననేపథ్యంలో ఈ ఎన్నికల్లో కీలకంగా పనిచేసి ఓటర్లను ప్రభావితం చేశారనే కక్షతో దాడులు జరిగినట్లు బహిరంగంగా వినిపిస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రొద్బలంతో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కీలక నేతల సహకారంతో రవిచంద్ర వ్యాపారాలపై జరిగిన ఐటీ,ఈడీ దాడుల్లో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా రవిచంద్ర మాట్లాడుతూ ఐటీ, ఈడీ దాడులను తీవ్రంగా ఖండిస్తూ తన కుటుంబ సభ్యుల దగ్గరి బంధువు గంగుల కమలాకర్ కుటుంబానికి చెందిన గాయత్రి శ్వేత గ్రానైట్ కంపెనీలపై ఐటీ, ఈడీ దాడులకు దిగడం సమంజసం కాదన్నారు. ఈ పరిశ్రమలో జిరో వ్యాపారం లేదని, నిజాయితీగా వ్యాపారం చేస్తున్న తమ సంస్థలపై అధికారులు జరిపే విచారణకు పూర్తిగా సహకరిస్తామని, నిత్యం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

# సూరారంలో చిరుతపులి దాడి

(మొదటి పేజీ తరువాయి..)



స్థానిక ఎస్ఐ మాదవ్ మాట్లాడుతూ హిమత్‌నగర్, సూరారం, తీగారం గ్రామ శివారులల్లో అటవీ ప్రాంతం, గుట్టలు ఉండడం వలన అందులో చిరుతపులి సంచారిస్తుందని పోలీస్ ఫారెస్ట్ శాఖలు అనుమానిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ఈ మూడు గ్రామల ప్రజలు బయట కానీ, పొలాల్లో పశువులను ఎట్టి పరిస్థితుల్లో కొట్టాలలో కట్టి వేయకూడదని, గొర్రెల కాపరులు, గొర్రెలను గుట్టల మీదకు మేతకు కొట్టుకుపోకూడదని, తెలిపారు. రాత్రి వేళల్లో ఎవరు గుట్టలో, పొలాల్లో తిరుగవద్దని, పోలీస్ పారెస్ట్ శాఖలు తరుపున హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. అలాగే చిరుతపులి అడుగులు కనబడిన, జాడ తెల్సిన వెంటనే పోలీస్ శాఖ వారికి గానీ ఫారెస్ట్ అధికారులకు గానీ సమాచారం ఇవ్వాలని కోరారు.

# మున్సిపాల్టీ చుట్టూ బ్లాస్టింగ్‌లే

(మొదటి పేజీ తరువాయి..)

మున్సిపాల్టీకి కేవలం 5కిలోమీటర్ల లోపు మున్సిపాల్టీపరిదిలోనే ఈ బ్లాస్టింగ్‌లు యదేచ్ఛగా నడుస్తున్నది.కనీసం ప్రజల కోసమైనా ఒక్కసారో ,రెండుసార్లో అదికారులు అనుమతి లేకుండా బ్లాస్టింగ్ పెట్టిన చోటికి వెళ్లి నామ మాత్రపు చర్యలు తీసుకున్నారా.. అంటే అదికూడా లేదు. అటువైపు పోవడానికే అదికారులు బయ పడుతున్నారంటే ఈ బ్లాసింగ్‌లు పెట్టెవారి వెనక ఎంతబలమైన శక్తులు ఉన్నాయో అర్దం చేసుకోవచ్చు. గుట్టలు చెట్లతో నిండి ఉన్న భూములను కొని కేవలం 10రోజుల లోపే గుట్టలు మాయమై అ ప్రాంతం సదునుగా సుందరంగా ఏర్పడి ప్లాట్స్ కొనేవారి కోసం స్వాగతం పులుకుతాయి. ఈ పదిరోజులు అటువైపుగా ఏ అదికారి వెళ్లడు ఒక వేళ్ల జాతీయ రహదారి వెంట వాహనాలలో వెళ్లినా కనబడదు శబ్దాలు కూడా వినపడవు. మున్సిపాల్టీ కార్యాలయం నుండి తొర్రూర్ రోడ్డు, ఇల్లందురోడ్డు కేసముద్రం రోడ్డ్ , కొరివి రోడ్డు వైపుగా అపై జాతీయ రహదారుల పక్కనే ఈ బ్లాస్టింగులు సాగుతున్నాయి.ప్రమాదకరమైన ఈ జిలిటన్ స్టిక్స్‌ను ఉపయోగించాలి అంటే పోలీసు,ఫైర్, మైనింగ్ శాఖల అనుమతి తప్పని సరి గాని ఈ మున్సిపాల్టీ పరిదిలో అ అవసరం లేదు. ఇక్కడ ప్రత్యేక అదికారాలు ఉన్నాయో ఏమోగాని చుట్టు నాలుగు వైపులా గుట్టలు ద్వంసం మైనాయి ప్లాట్స్‌గా అవతరించాయి.అసలు ట్రాక్టర్లకు క్రషర్‌మిషన్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి దానికి జాకీలుపెట్టి పెద్దపెద్దబండలకు హోల్స్ వేసి అందులో మందునింపి పేల్చుతారు.బ్లాసింగ్ సమయంలో పేల్చిన సందర్బంలో ప్రమాదాలకు గురై అనేకమంది మృత్యువాత పడిన ఘటనలు అనేకం .గతంలో కొరివి మండలం మమబూబాబాద్ ఇల్లందు ప్రదాన రహదారికి సమీపంలోఉన్న క్రషర్ మిషన్ దగ్గర బాంబు పేలి అ ప్రాంతంలోనే పశువులను మేపుతున్న కాపరి చనిపోగా నాటి డిఎస్‌పి సీరియస్‌గా తీసుకుని క్రషర్‌మిషన్ సీజ్‌చెయ్యడంతో పాటు దాని యజమానిపై పకడ్బందిగా కేసునమోదు చెయ్యడంతో అరెస్ట్ కాకుండా ముందస్తు బెయిల్ కోసం ఎంత ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు చివరికిఅరెస్ట్ అయ్యాడు దాదాపు నెలలపాటు బెయిల్ దొరకలేదు. నాటి అదికారిపై రాజకీయ వత్తిడి ఎంత వచ్చినా లొంగలేదు. నాడు అ డిఎస్‌పికి ప్రజలు ప్రశంసలు కురిపించారు.కాని ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడంలేదు అందుకు సజీవసాక్ష్యం ఈ బ్లాసింగ్‌లే. అనుమతలు లేకుండా బ్లాసింగ్‌లు చేసిన ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారులే లేఅవుట్ లేకుండానే తక్కువ రోడ్లుతీసి గ్రీన్‌బెల్ట్‌కు ఏలాంటి స్థలం ఇవ్వకుండానే అమ్మకాలు చేస్తుంటే ఎవ్వరైనా వెళ్లి ఈ ప్రాంతంలోని వెంచర్‌లో ప్లాట్స్ కొన వచ్చా అని టౌన్‌ప్లానింగ్ అదికారిని అడిగితే అనుమతి ఉంటే ఉందని లేదంటే లేదని చెబుతున్నారు కాని లేవుట్ లేదని చెప్పేఅదికారులే లేవుట్ లేకుండా ప్లాట్స్ చేసిన వెంచర్‌పైమాత్రం చర్యలుతీసుకునే ధైర్యం మాత్రం చెయ్యడంలేదు దీంతో అడ్డుఅదుపు లేకుండానే రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు.



# అక్రమంగా మట్టి తరలింపు నిలిపివేయాలి

**-పెండం రామానంద్**

*నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణానికి ఆనుకొని ఉన్న పేద ప్రజలకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల భూమిలో జెసిబి తో అక్కడ ఉన్న కాంట్రాక్టర్ 10 నిండి15 ఫీట్ల లోతు తో అట్లి భూమిని అక్కరకు రాకుండా చేస్తూ అక్కడ లెవెలింగ్ అని మరియు కూరగాయల మార్కెట్లోకి నిర్మిస్తూన్న నిర్మాణానికి లెవలింగని మట్లి తరలిస్తున్నారు.ఇక్కడ ఉన్న కాంట్రాక్టర్లు రాత్రికి రాత్రి మధ్యవర్తులతో 1000-1500 ట్రిప్పు చొప్పున మట్టి తరలింపు చేస్తున్నారు.ఇక్కడున్న లోకల్ నాయకులకు తెలియదా మరియు ఎమ్మెల్యేకు తెలియదా అందరికీ తెలిసే ఇలా చేస్తున్నారన్నారు. ఇప్పటికే



ప్రజలు గమనించారు. ఇకనైనా బయటి నుండి మట్టి తీసుకొచ్చి దాన్ని లెవలింగ్ చేయాలని అక్కడ నిర్మించిన భూమిని గుంతలు గుంతలుగా చేయకూడదని అధికారులు ఇప్పటికైనా స్పంది ంచి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తూ ఆర్డీఓ ఆఫీస్లో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ పెండం రామానంద్, నర్సంపేట అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ గాజుల రమేష్, మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, ఓబీసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒర్సు సాంబయ్య, నాడెం నగేష్, ప్రదాన కార్యదర్శి ఒర్సు శీను, కాంగ్రెస్ ముఖ్య నాయకులు శ్రీరామోజు మురళి, లక్కాసు రమేష్, గొపు మహేందర్ రెడ్డి, పిన్నింటి కిరణ్ కుమార్, రాంబాబు, రవి చారి తదితరులు పాల్గొన్నారు.

## అప్పల బాధతో పురుగుల
# మందు తాగి రైతు మృతి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త:*



సాగు చేసిన పంటలకు తెచ్చిన అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి రైతు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని జంగిలిగొండ గ్రామ శివారు రోటిబండతండ గ్రామ పంచాయితీ పరిధిలోని దూద్యతండలో చోటు చేసుకుంది. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం దూద్య తండాకు చెందిన బానోత్ రాములు (40) అనే రైతు తనకున్న 3 ఎకరాల భూమిలో మిర్చి, పత్తి, వరి సాగు చేయగా ఆ పంటలు అనుకున్న విధంగా అధిక దిగుబడి రాకపోవడంతో పంటకు తెచ్చిన అప్పు తీర్చలేక మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి మృతి చెందాడని తెలిపారు. ఈ సంఘటనపై మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరుకర.

## లింగాపూర్లో కొనుగోలు కేంద్రం ప్రారంభం

*మానకొండూర్, ప్రభాతవార్త:*



మండలంలోని లింగాపూర్ గ్రామంలో మానకొండూర్ విశాల సహకారం పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శేఖర్గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్ధతు ధర పొందలాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచనశ్రీనివాస్రెడ్డి, మానకొండూర్ సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, వైస్చైర్మన్ పంజాల శ్రీనివాస్గౌడ్, పితాంబర్రావు, ఉపసర్పంచ్ రజితభాస్కర్, టీఆర్ఎస్ మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, డైరెక్టర్లు కొమ్ముల కరుణాకర్రెడ్డి, రొడ్డ మహేందర్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్కు గుర్రై కౌలురైతు మృతి

*బయ్యారం నవంబరు 10 ప్రభాతవార్త:*



విద్యుత్ షాక్కు గుర్రై కౌలురైతు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. మండలంలో ని సంతులాల్ పోడు తండాకు చెందిన జర్పుల బన్స్య(55) అనే రైతు కౌలుకు తీసు కున్న పొలం వద్దకు పోయి పొలంలోని పంటను చూసిన అనంతరం వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన బన్స్య విద్యుత్ మోటర్ పక్కనే ఉన్న పచ్చి గడ్డిని కోస్తుండంతో కొడవలి విద్యుత్ తీగలకు తగిలి కరెంట్ షాక్కు గుర్రై అక్కడిక్కడే మృతి చెందాడు .మృతునికి బార్య ఇద్దరు కొడుకులు. బయ్యారం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుని కుటుంబాలకు పరామర్శ

*నెల్లికుదురు,నవంబర్ 10,ప్రభాతవార్త*



మండలంలోని కౌంసల్యదేవిపల్లి శివారు రూప్లా తండాలో ఇటీవల పాముకాటుకు మృతి చెందిన బానోతు రవి కుటుంబాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్చైర్మెన్ మెరుగు సత్యనారాయణతో కలిసి డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ బాధ్యులు, పిసిసి సభ్యులు మాలోతు నె హ్రూ నాయక్ పార్టీ నాయకులు నెలకూర్తి చంద్రారెడ్డి,ఎస్టీసెల్ మండల నాయకులు గుగులోతు రవినాయక్, డోర్నకల్ మండల పార్టీ అధ్యక్షులు జగదీష్నాయక్, మైనార్టీసెల్ మండల నాయకులు విషాక్పాష,శ్రీనునాయక్, లాల్, రాము, శ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

**దంతాలపల్లిలో.....**

దంతాలపెల్లి ః ఇటీవల అనారోగ్యంతో మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన రెండవ ఎంపీటీసి అల్వాల యేసు భర్త అల్వాల శంకర్ మృతిచెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్ గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మృతుని కుటుంబానికి ఆర్ధిక సాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ, మండలాధ్యక్షులు కందిమల్ల భరత్బాబు, నాయకులు జగన్, లాలు నాయక్, జగదీశ్వర్, నాగార్జున, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని నిదానపురం, దంతాలపల్లి మండల కేంద్రంలో ఇటీవల పార్టీకి చెందిన కార్యకర్త మృతి చెందగా వారి కుటుంబానికి కూడా ఆర్ధిక సాయాన్ని అందచేశారు.

## సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కకుండా జాగ్రత్తగా ఉండాలి

**-ఎస్సై పరమేష్**

*ఎల్కతుర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు బాటసారులకు సైబర్ నేరగాళ్లల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు అవగాహణ చేసి వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పరమేష్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఫోన్ నెంబర్లు ఈ మెయిల్ మెసేజ్లు కస్టమర్ కేర్ బ్యాంక్ సిబ్బంది క్రెడిట్ కార్డు ఏటీఎం లాంటి లోన్




ఇప్పిస్తామని ఫోన్ ద్వారా చేస్తు వస్తున్నారని వారిపై అ ప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఎస్సై పరమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బక్కయ్య సోమేశ్వర్ వలి హోంగార్డు రాజు ఆటో డ్రైవర్లు వెంకటేశ్ యాదవ్ రాజు, బొంకూరి సుధాకర్, పిట్టల మహేందర్, సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చెకుముకి సైన్స్ గోడ పత్రిక ఆవిష్కరణ

*చిన్నగూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూలులో నవంబర్ 10న చెకుముకి మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ వెంపటి విజయ్ రాజ్ ప్రధానోపాధ్యాయులు రెహమాన్తో కలిసి చెకుముకి సెన్స్ సంబురాలు 2022 గురువారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం విజయ్ రాజ్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి టెస్టు ఈ నెల 18న పాఠశాల స్థాయి, 22న మండల స్థాయి, 27న జిల్లా స్థాయి, డిసెంబర్ 9, 10, 11 తేదీలలో రాష్ట్ర స్థాఇయలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ అన్ని యాజమాన్య పాఠశాలలకు చెందిన 8,9,10 తరగతి చదువుతున్న ఇంగ్లీషు, తెలుగు మీడియం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సతీష్, సురేష్, శ్రీనివాసరెడ్డి, కొలిపాక శ్రీనివాస్, రఘుపతి, పుష్పలీల, సోని, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## మొరం ట్రాక్టర్లు పోలీస్టేషన్కు తరళింపు

*చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త*



అక్రమంగా మొరం తరళింపుపై అధికారులు కొరడ జులుపించారు. మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ సమీపంలో కొంత మంది దళారులు మొరాన్ని తరళిస్తూ గుట్టను ఆక్రమించుకుంటున్న విషయంపై వార్త దినపత్రికలో ఈ నెల 9న వెలువడిన కథనంపై అటు రెవిన్యూ, ఇటు పోలీస్ అదికారులు వెంటనే స్పందించారు. వెంటనే ఆ గ్రామానికి వెళ్లి మట్టి తరళింపును అడ్డుకున్నారు. మట్టి తరళింపుకు ఉపయోగించే జేసీబీ యంత్రంతో పాటు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని నేరుగా పోలీస్టేషన్కు తరళించారు. అనుమతి లేకుండా విచ్చలవిడిగా మట్టి తరళింపు చేయడం చట్టవిరుద్ధమని వారు పేర్కొన్నారు. కాగా రెండు రోజుల నుండి పోలీస్టేషన్లోనే ఉండిపోయాయి.

## ప్రభుత్వ ఉద్యోగులు ట్రాఫిక్ నియామలను పాటించాలి

**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. బాబులాల్**

*వరంగల్ క్రేమ్ 10ప్రభాతవార్త:*



వరంగల్ రైల్వేఉద్యోగులు ట్రాఫిక్ నియమాలు తప్పని సరిగా పాటించాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. బాబులాల్ అన్నారు. గురువారం వరంగల్ రైల్వేస్టేషన్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సీఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం అంటేనే గౌరవ ప్రదమని అందులో రైల్వే శాఖ అంటే ప్రత్యేక గౌరవం ఉంటుందని అన్నారు. విధులకు వచ్చిపోయే క్రమంలో ఉద్యోగులు ట్రాఫిక్ నియమాలను పాటించి సాటి ప్రజానీకనికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఉద్యోగులు హెల్మెంట్లు లైసెన్సులర్, వాహన నెంబర్ ప్లేట్స్ పెట్టాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. మీలాంటి ఉద్యోగులను చూసి సామాన్య ప్రజలు నేర్చుకునే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చుశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ యస్.ఐ. రామారావు, శ్రీనివాసులు, స్వామి ఛీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్, 60మంది రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

పరకాల వార్త

# హిందూ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయాలి

## సోషల్ మీడియా ద్వారా హిందుత్వంపై దాడులను తిప్పికొట్టాలి;పోసాని మురళీధర్‌రావు

*పరకాల, నవంబర్ 10, ప్రభాతవార్త*

హైందవ సంస్కృతినీ విశ్వ వ్యాప్తం చేయాలనీ హిందుత్వంతోనే శాంతి,సోదరభావం, సహజీవనం సాధ్యమనీ భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని బీజేపీ సీనియర్ నాయకుడు మధ్యప్రదేశ్ ఇ ంచార్జ్ పోసాని మురళీధర్‌రావు అన్నారు.పరకాలలో గురువారం జరిగిన భారత్ నీతి డిజిటల్ హిందూ సమ్మేళనం లలితా కన్వెన్షన్ హాల్‌లో జరిగింది.ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జి పి.మురళీధర్‌రావు ముఖ్య అతిథిగాఇ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే హిందుత్వకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.ఇటీవల కాలంలో హిందుత్వంపై అనేక చర్చలు జరుగుతున్నాయన్నారు.హిందుత్వలో భాగమైన యోగాతో శారీరక,మానసిక ఆరోగ్యం కలుగుతుందన్నారు.యోగాతో క్రమశిక్షణ అలవడుతుందని,నమన్యలను,నవాళ్లను ఎదుర్కొనే శక్తి వస్తుందని తెలిపారు.ఐక్యరాజ్య సమితి ఇంటర్నేషనల్ యోగా డే ను



ప్రకటించడం ప్రధాన మంత్రి మోడీ కృషి ఫలితామే అన్నారు.టీఆర్ఎస్ పాలనలో హిందువులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. హిందుత్వను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలు వేల సంవత్సరాల క్రితం నాటి అన్నారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వం ప్రపంచానికే ఆదర్శమన్నారు.హిందూ ధర్మ రక్షణ కోసం సోషల్ మీడియా సూపర్ పవర్‌గా మారిందన్నారు.అనంతరం పితాధిపతురాలు లలితా గాయత్రీ మాట్లాడుతూ నేడు సమాజంలో సోషల్ మీడియా దూసుకెళ్తుందనీ,యువత దీనిని సద్వినియోగ ం చేసుకొని మంచి ఫలితాలు సాధించవచ్చుననీ పేర్కొన్నారు.దేశంలోని ప్రాచీన ఆలయాలు వాటి ప్రాముఖ్యత జీవ నదులు నాటి చరిత్ర భాషలు ఆటలు, పాటలు, సంస్కృతి, సాంప్రదాయాల గురించి సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేసుకోవడంతో మన దేశ గొప్పతనం ప్రపంచం దృష్టికి వెళ్లె అవకాశాలు ఉన్నాయన్నారు.సీనియర్ జర్నలిస్ట్ దేవికారెడ్డి మాట్లాడుతూ భారత్‌లోని వారణాసి, కాశి, మదురై వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు సమీపంలోని మసీదుల్లో ఆలయాల ఆనవాళ్ళ ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయన్నారు.అక్కడ అభించే వస్తువుల ఆధారంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి ప్రజలు కట్టుబడి ఉండాలన్నారు.దేశ రాజకీయాలను విధానాలను సమర్థిస్తున్న పార్టీలు నాయకులందరి పట్ల కూడా సోషల్ మీడియా ద్వారా అప్రమత్తంగా ఉండాలనే ప్రచారానికి డిజిటల్ హిందూ సమ్మేళనం పిలుపునిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్టూడియో 18 చైర్మన్ భరత్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మందాటి సత్యనారాయణ, మొలుగూరి భిక్షపతి, వరద రాజేశ్వర్‌రావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జిలు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, చందుపట్ల కీర్తి రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గాజుల నిరంజన్, సంఘ పురుషోత్తం, మార్త రాజభద్రయ్య, కౌన్సిలర్లు అర్ పి జయంత్ లాల్, బెజ్జంకి పూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

## పంటలను రక్షించండి మహాప్రభో!

*పరకాల, నవంబర్ 10, ప్రభాతవార్త*



పొలాల్లో వేసిన పంటలను పందుల నుండి కాపాడాలని పరకాల పట్టణ రైతులు ఆందోళన బాట పట్టారు.పంటలను రక్షించాలని డిమాండ్ చేస్తూ వారు గురువారం పురపాలక సంఘం కార్యాలయం ముందు ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు.వేలాది రూపాయాలు పెట్టుబడి పెట్టి తాము పొలాల్లో పంటలు వేస్తే, పందులు వచ్చి ఆ పంటలను పాడు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, తమ పంట పొలాలను రక్షించి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పలువురు రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌లో తల్లిదండ్రులకు అవగాహన

*పర్వతగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త*



గోపనపల్లి అంగన్వాడీ సెంటర్ 2లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్డ్స్ పై పిల్లల తల్లిదండ్రులకు పిల్లల వయసుకు తగిన బరువు,వయసుకు తగిన ఎత్తు గురించి వారి తల్లిదండ్రులకు అవగాహన గురువారం కల్పించడం జరిగింది మరియు బాలామృతము,ఎగ్స్ ఇవ్వడం జరిగింది. గ్రామ ఎంపీటీసీ సూర రమేష్, గ్రామ కార్యదర్శి సదానందం, ఉన్నత పాఠశాల హెచ్ఎం లింగమూర్తి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పూర్ణచందర్, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్స్, పిల్లల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది.

## నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

*రాయపర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త*

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో జేతురాంతండా గ్రామానికి చెందిన గుగులోతు సూర్య, జగన్‌లకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజల సంజీవని అని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పేద ప్రజలు అనారోగ్యలతో బడపడొద్దనే ఉద్దేశ్యంతో సీఎం రిలీఫ్‌ఫండ్ పథకాన్ని అందిస్తున్నారన్నారు. జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, ఎంపిడివో జీ.కిషన్, సర్పంచ్ నేతవత్ కిషన్‌నాయక్, అనిమిరెడ్డి, యాకుబ్‌రెడ్డి, రవినాయక్ పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణపై సమీక్ష సమావేశం

*పర్వతగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త*



మామునూరు సబ్ డివజన్ పరిదిలోని స్టూషన్ల వారీగా నేర నియంత్రణపై సమీక్ష సమావేశాన్ని పర్వతగిరి పోలీస్ స్టేషన్లో మామునూరు ఏసిపి నరేష్ కుమార్ గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా పెండింగ్ కేసులు,వర్టికల్ కేసులపై సమీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు.ఫిర్యాదుదారులు పట్ల మర్యాదగా వ్యవహరించాలని,ప్రతి కేసును క్షుణ్ణంగా విచారించాలని ఆయన సూచించారు.ఆయా స్టేషన్లో పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని,సీసీ కెమెరాల ఏర్పాటుతో నిఘా పెరుగుతుందని దీంతో నేరాల విచారణ సత్వరం జరుగుంద న్నారు.నేర నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాల న్నారు. పర్వతగిరి సీఐ అనుముల శ్రీనివాస్, గీసుకొండ సీఐ రాయల వెంకటేశ్వర్లు, మామునూరు సిఐ క్రాంతి కుమార్, పర్వతగిరి ఎస్సై దేవేందర్, సంగం ఎస్సై దేవేందర్, అయినవోలు ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

## సైబర్ క్రైంస్,ఒపెన్ హౌస్ అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

*పర్వతగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త*



పర వ్తతగిరి ఆదర్శ పాఠశాలలో వరంగల్ పోలీసు కమిషనర్ మరియు చైల్డ్ హెల్ అలైన్ ఆధ్వర్యంలో గురువారం సైబర్ క్రైంస్,ఓపెన్ హౌస్ అనే అంశాల మీద విద్యార్థులకు అవగాహన సదసు ్స ఏర్పాటు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సిఐ ఎ.శ్రీనివాస్, ఎస్సై డి.దేవేందర్, ఎంపిడీఓ సిహెచ్.సంతోష్, ఎంఆర్ఓ కమ్లీ, సర్పంచ్ సిహెచ్.మాలతీ సోమేశ్వర్, ఎంపిటిసి ఎం.రాజు, ఎస్ఎంసి చైర్మన్ ఎం.వీరన్న, చైల్డెన్ ప్రతినిధులు పాఠశాల ఇంఛార్జ్ సిలువేరు మహేందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే అరూరి

*రాయపర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త*



దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన 5గురు కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు 5లక్షల 580 రూపాయల విలువగల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే టిఆర్ఎస్ ప్రభ్తవ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మార్గం బిక్షపతి, ఫ్యాక్స్ చైర్మన్ రాజేష్‌కన్న, మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు చర్మ వ్యాధి టీకాలు వేయించాలి

*రాయపర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త*



పవువులకు సకాలంలో చర్మవ్యాధి టీకాలు వేయించి వాటిని వ్యాధులు భారీ నుండి కాపాడుకోవాలని సర్పంచ్ సూదుల దేవేందర్ అన్నారు. గురువారం మండలం లోని బురహాన్‌పల్లి గ్రామంలో ఉచిత చర్మ వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సోకే వ్యాధుల్లో నిర్లక్ష్యం వహించకుండా రైతులు వ్యాధికారి సలహా మేరకు ముందస్తు టీకాలు వేయించాలని కోరారు.

# ఆర్టీసి అభివృద్ధే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యం

### ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఎందరో ప్రయాణికులకు ప్రతినిత్యం రవాణా సేవలందిస్తున్న ఆర్టీసి సంస్థ అభివృద్ధే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రీజియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం టీఎం జీవో భవన్‌లో నిర్వహించారు. ఇట్టి సమావేశానికి సభధ్యక్షులుగా ఈఎస్‌బాబు ముఖ్య అతిథిగా చీఫ్ విప్ హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమానికి రీజియన్‌లోని డిపోల నుండి రాష్ట్ర నాయకులు, జోనల్ నాయకులు, రీజియన్ నాయకులు, డిపో అధ్యక్ష, కార్యవర్గ వర్కింగ్



ప్రెసిడెంట్, గ్యారేజి కార్యదర్శులు మహిళా నాయకురాల్లు, ప్రతి డిపో నుండి అధిక సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు. చీఫ్‌విప్ వినయ్ భాస్కర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసి సంస్థను ఆర్టీసి సిబ్బందికి సంబందించిన సంక్షేమ పథకాలను గత ప్రభుత్వాల కంటే తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమ ంత్రి కేసిఆర్ ఎక్కువగా ఆదుకుంటున్నారని ఇక ముందు కూడా అదేవిధంగా సంస్థను, కార్మికులను ఆదు కుంటారని ఇక నుండి వరంగల్ రీజియన్‌లోని ప్రతి కార్మికుడికి అందుబాటులో ఉండి మీ కష్ట సుఖాలలో తోడు ఉంటానని కార్మికులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను, జీత భత్యాలను అతి త్వరలో తీర్చుతామని ఆర్టీసి కార్మికులపై కేసిఆర్‌కి ప్రేమ విశ్వాసం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వన్ డిపో నుండి పీడీ రెడ్డి, జీఆర్. స్వామి, హెచ్‌ఎన్‌కే నుండి పాషా, వరంగల్ టూ డిపో నుండి కే.శోభన్‌బాబు, బి.సమ్మయ్య, పిఆర్‌కేఎల్ నుండి శ్రీను, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావుపద్మని పరామర్శించిన ఈటెల

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

బుదవారం కారు ప్రమాదంలో గాయపడ్డ బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మను తన నివాసంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ అబద్దాల పునాదుల మీద ప్రభుత్వం నడిపే వ్యక్తి కేసిఆర్ అని, సొంత పార్టీ మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేసిన ఏకైక సీఎం కేసిఆర్ అన్నారు. ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే అవకాశం తెలంగాణలో లేదన్నారు. ప్రధాని మోది తెలంగాణకు సీఎం కేసిఆర్ పరారి అవుతున్నారన్నారు. సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ మాటలు చూసి తెలంగాణ ప్రజలు కృంగిపోతున్నారన్నారు. ప్రధాన మ ంత్రిని రిసీవ్ చేసుకొని సీఎం కేసిఆర్ ఒక్కడే అన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందాలని మోడి చూస్తుంటే కేసిఆర్ రాజకీయం చేస్తున్నారన్నారు. సీపీఎం, సిపిఐ పార్టీలను, పలు సంఘాలను రెచ్చగొట్టి ప్రధాని మోడిని అడ్డుకునే ప్రయత్నం సరికాదన్నారు. తెలంగాణలో సీబీఐ ఎంటర్ కావద్దని జీవో ఇచ్చారు. మరి ఈయన డిల్లీకి రావద్దని చెప్పవచ్చా...? అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు బొగ్గు గని ప్రైవేటీకరణ చేయరు కేసిఆర్ మాయలో పడి సింగరేణి కార్మికులు నిరసనలు చేస్తున్నారన్నారు. మునుగోడులో గొల్ల కురుమల



బ్యాంక్ అకౌంట్ హోల్డ్‌లో పెట్టారన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో టిఆర్ఎస్‌ను బొదపెట్టాలని చూస్తున్నారన్నారు. ప్రధాని మోడి టూర్ విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

## క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

దుగ్గొండి, నవంబర్ 10, ప్రభాతవార్త



క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పాఠశాల చైర్మన్ నగనబోయిన రవి అన్నారు. మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాలలో విద్యార్థులను గురువారం సన్మానం చేశారు. 6వ తేదిన నర్సంపేట మినీ స్టేడియంలో జిల్లా స్థాయి అండర్ 14 బాలబాలికల రబ్బీ పోటీలను నిర్వహించారు. ఆదర్శవాణి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎంపిక అయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తుందన్నారు. ఆటలతో మానసిక ఉల్లాసం వస్తుందన్నారు. క్రీడలు భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. ఈ నెల 12, 13, 14 మెదక్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పిండి యుగేందర్, పీఈటీలు కార్తీక్, శ్రీకాంత్, దేవేందర్, భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వంలో నూతన గ్రంధాలయాల పునరుద్దరణ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



నేటి సాంకేతిక యుగంలో గ్రంథాలయాలు మరుగున పడిపోయాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో అనేక నూతన గ్రంథాలయాలు, ఆధునికీకరణ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీన్‌ఖాన్ అధ్యక్షతన సెంట్రల్ లైబ్రరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చీఫ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై గ్రంథాలయాల వారోత్సవాల ప్రాముఖ్యత వివరించారు. 14 నుండి 20 వరకు పలు కార్యక్రమాలను గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి పద్మజ, మాజీ కార్పొరేటర్, అబూబకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మందును వాడి వ్యాదులను నియంత్రించాలి

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

సమయానికి మందులు వాడి పలు రకాల వ్యాదులను నియంత్రించుకోవచ్చని లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ వద్ద దీర్ఘకాలిక వ్యాదులతో బాదపడుతున్న పలువురు బాదితులకు గురువారం మందుల కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం వంటివి దీర్ఘకాళిక వ్యాదులు పెరగకుండా చూసుకోవాలన్నారు. ఇందుకు ప్రభుత్వం నుండి మంజూరైన మందులను వినియోగించుకోవాలన్నారు. వీటితో పాటే తమ యొక్క ఆహార అలవాట్లను అదుపులో ఉంచుకొని శారీరక వ్యాయామం చేయడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పసునూటి రమేష్, ఓరుగంటి కట్టయ్య, ఆశా వర్కర్ సంధ్య, అరుణ, రాములు, బ్రహ్మాచారి, యాకయ్య, కట్టయ్య, వెంకటయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## కాజిపేట దర్గా డివిజన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



కాజీపేట దర్గా డివిజన్ సమస్యల పరిష్కారంనకు ప్రత్యేక శ్రద్ద వహించాలని చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్‌హాల్‌లో ఆయన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి కాజిపేట దర్గా డివిజన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ నగర అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని అనేక కోట్ల రూపాయలతో డివిజన్‌లలో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. దర్గా రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జితో పాటు బోడికుంటకు చెందిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి తగిన ప్రతిపాధనలు సత్వరమే రూపొందించాలని అన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలు కాకుండా సర్వే చేయాలని ఆదేశించారు. డివిజన్‌లో మిషన్ భగీరథ పైపులు మరమ్మత్తులు తక్షణమే చేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. రైల్వే ట్రాక్ పరిధిలో రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని అన్నారు. దర్గా నుండి బోడికుంట్ల వెళ్లే మార్గంలో రహదారులను మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. డివిజన్‌లో గల స్మశాన వాటికలో కనీస వసతులను కల్పించాలని అన్నారు. వచ్చే వారం డివిజన్‌లో అధికారులతో కలిసి పర్యటణ చేస్తానని అన్నారు. డ్రైనేజి ఇబ్బందులు తొలగించాలని అన్నారు.

## అనఘాష్టమి వ్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన చీఫ్‌విప్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



వరంగల్ పట్టణంలోని డిసెంబర్ 16న దత్త క్షేత్రం వారి ఆధ్వర్యంలో గణపతి సచ్చితానంద స్వామి ఆశిస్సులతో జరుగనున్న అనఘాష్టమి వ్రత కరపత్రం, వ్రత సంబంధిత ఏర్పాట్లపై క్షేత్రం నిర్వాహకులు నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌పివ్ దాస్యం వినయ్‌భాస్కర్ పర్యవేక్షించారు. పదివేల మంది ఈ వ్రతంలో పాల్గొననున్న తరుణంలో అన్ని శాఖలతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించి పకడ్భందీగా ఏర్పాట్లు చేస్తామని ఆయన అన్నారు. వరంగల్ నగరంలో ఇంత ఘనంగా అనఘాష్టమి వ్రతం నిర్వహిస్తున్నందున భారీగా ప్రజలు హాజరుకావాలని ఆయన అన్నారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నగరంలో జరగడం శుభ సూచికమన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి సచ్చితానందస్వామి ఆశ్రమం, మైసూర్ నుండి సమన్వయకులుగా విచ్చేసిన కళ్యాణ్‌స్వామి, చక్రవర్తిస్వామి, దత్తక్షేత్ర కార్యనిర్వాహకులు వామన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# రైతుల సంక్షేమం కోసమే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ

**నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రైతుల సంక్షేమంతో పాటు దేశ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రామగుండం ఎరువుల ఫ్యాక్టరిని పునరుద్దరించి ఈ నెల 12న ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1999 మార్చి 31న అప్పటి ప్రభుత్వం పలు కారణాలతో రామగుండం యూరియా ఎరువుల ఫ్యాక్టరిని మూసివేయగా బిజెపి ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పునరుద్దరణ చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం బొగ్గుతో ఫ్యాక్టరీని నడిపించి నష్టాల భారిన పడటంతో ఆనాడు ప్రభుత్వం లాక్‌ఔట్ చేసిందని ఇప్పుడు గ్యాస్ ఆధారంతో పునర్‌నిర్మాణం చేస్తుందన్నారు. రూపాయలు 6638 కోట్లు ఖర్చు చేసి రైతులకు సబ్సిడిపై యూరియా అందించాలనే లక్ష్యంతో మోడి ప్రభుత్వం ఈచర్య చేపట్టిందన్నారు. 45 కిలోల యూరియా బస్తా తయారి కోసం రూపాయలు 1500 ఖర్చు అవుతుందని కేంద్ర ప్రభుత్వం మాత్రం రైతులకు 266 రూపాయలకు అందిస్తూ 1233 సబ్సిడి ఇస్తుందన్నారు. ఇప్పటికే రూపాయలు 75 కోట్ల లాభాలు చూపిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం రైతుల కోసం ఈ ప్రయత్నం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని పర్యటన అడ్డుకోవడానికి ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలోని కమలాపురం రేయాన్స్ ఫ్యాక్టరిని అదేవిధంగా నిజామాబాద్‌లోని షుగర్ ఫ్యాక్టరిని ఎనిమిదేళ్లు గడుస్తున్నా తెరవలేక పోయిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో ఒక్క ఫ్యాక్టరీని కూడా పునరుద్దరణ చేపట్టలేదన్నారు. వరంగల్‌లోని టెక్స్‌టైల్ పార్క్ పనుల్లో టిఆర్ఎస్ నాయకులు కాంట్రాక్టు పనులు పూర్తి చేశారే తప్పా టెక్స్‌టైల్స్‌తో ఇంత వరకు ఒరిగిందేమి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందే తప్పా ఏమాత్రం అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. 12న రామగుండం ఎరువుల ఫ్యాక్టరి ప్రారంభోత్సవాన్ని రైతులందరు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, జిల్లా కార్యదర్శి రేసు శ్రీనివాస్, నెక్కొండ మాజీ జడ్పిటిసి గటిక అజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, పట్టణ అద్యక్షులు బాల్నె జగన్, కంబంపాటి ప్రతాప్, సుదర్శన్, శీలం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## మొరం ట్రాక్టర్లు పోలీస్‌స్టేషన్‌కు తరళింపు

**చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**



అక్రమంగా మొరం తరళింపుపై అధికారులు కొరడ జులుపించారు. మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ సమీపంలో కొంత మంది దళారులు మొరాన్ని తరళిస్తూ గుట్టను ఆక్రమించుకుంటున్న విషయంపై వార్త దినపత్రికలో ఈ నెల 9న వెలువడిన కథనంపై అటు రెవిన్యూ, ఇటు పోలీస్ అదికారులు వెంటనే స్పందించారు. వెంటనే ఆ గ్రామానికి వెళ్లి మట్టి తరళింపును అడ్డుకున్నారు. మట్టి తరళింపుకు ఉపయోగించే జేసీబీ యంత్రంతో పాటు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని నేరుగా పోలీస్టేషన్‌కు తరళించారు. అనుమతి లేకుండా విచ్చలవిడిగా మట్టి తరళింపు చేయడం చట్టవిరుద్దమని వారు పేర్కొన్నారు. కాగా రెండు రోజుల నుండి పోలీస్టేషన్‌లోనే ఉండిపోయాయి.

## భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక

**నెక్కొండ, నవంబర్ 10, ప్రభాతవార్త**



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కామల్ల ఐలన్న, ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్, ఉపాధ్యక్షులు మల్లం రమేష్‌పటేల్ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కమిటి ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బత్తుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మంద సురేష్, సలహాదారులు ఎండి జమీల్, ముఖ్య సలహాదారుడు ఆవుల ఎల్లస్వామి, ప్రధాన కార్యదర్శి బత్తుల గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

**నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**



బుదవారం ఈటెల రాజేందర్ కాన్వాయి మీద టీఆర్ఎస్, బీఆర్ఎస్ గుండాలు రాళ్లతో దాడిని నిరసిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు రేవూరి ప్రకాష్‌రెడ్డి సూచన మేరకు కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా పోలీస్ పర్మిషన్‌తో మునుగోడు మండలం పలవెల గ్రామంలో ప్రచారం చేస్తుండగా బిజెపి కార్యకర్తలపై ఎమ్మెల్యేమని మరిచిపోయి రోడ్ సైడ్ రౌడీల మాదిరి టీఆర్ఎస్ కార్యకర్తలతో రాళ్లు, కర్రలతో దాడి చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. బాల్నె జగన్ మాట్లాడుతూ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఉప ఎన్నికలలో ఊరి ప్రజలకు రోజు మందు, విందు, నిర్వహించడం యువతను తాగుబోతులను తయారు చేస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్నారు. ఓడిపోతామనే బయంతో ఇలాంటి దాడులకు కేటీఆర్ డైరెక్షన్‌లోనే ఇదంతా జరుగుతుందని ప్రజా క్షేత్రంలో మీకు శిక్షలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వడెడ్డపల్లి నరసింహరావు, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణగౌడ్, చిలువేరు రమేష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కటుకూరి దామోదర్‌రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యఓఉలు సమ్మయ్య, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తక్కళ్లపెల్లి ఉమా, చింతం విజయరాణి, కోమటి సరోజన, సుంకరనేని జానకి, పంజాల రాము తదితరులు పాల్గొన్నారు.

## నూతన షోరూమ్‌ను ప్రారంభించిన టిపిసిసి సభ్యులు



**నెక్కొండ, నవంబర్ 10, ప్రభాతవార్త**

మండల వరంగల్ రోడ్డులో గల హెచ్‌పీ గ్యాస్ పక్కన గల పొదిల నారాయణ నూతనంగా కేఎన్‌టీ, టైర్స్ షో రూమ్‌ను టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి , వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్, నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మందును వాడి వ్యాదులను నియంత్రించాలి

**చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**



సమయానికి మందులు వాడి పలు రకాల వ్యాదులను నియంత్రించుకోవచ్చని లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ వద్ద దీర్ఘకాలిక వ్యాదులతో బాదపడుతున్న పలువురు బాదితులకు గురువారం మందుల కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం వంటివి దీర్ఘకాళిక వ్యాదులు పెరగకుండా చూసుకోవాలన్నారు. ఇందుకు ప్రభుత్వం నుండి మంజూరైన మందులను వినియోగించుకోవాలన్నారు. వీటితో పాటే తమ యొక్క ఆహార అలవాట్లను అదుపులో ఉంచుకొని శారీరక వ్యాయామం చేయడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పసునూటి రమేష్, ఒరుగంటి కట్టయ్య, ఆశా వర్కర్ సంధ్య, అరుణ, రాములు, బ్రహ్మచారి, యాకయ్య, కట్టయ్య, వెంకటయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలి: రేవూరి

**నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త**

అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మాజీ శాసన సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర ఎస్సీ మోర్చా విభాగం సూచనల మేరకు నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నల్లబెల్లి సుదర శ్రన్ ఏర్పాటు చేసిన సమావేశానికి రేవూరి ముఖ్య అతిథులుగా విచ్చేసి దళిత సంపర్క అభియాన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల గురించి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వడెడ్డపల్లి నరసింహ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్, దూపటి ఆనంద్, నెక్కొండ మాజీ ఎంపిపి ఘటిక అజయ్, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని, భారతి, జిల్లా ఎస్సీ, మోర్చా ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాష్, మండల అద్యక్షులు జన్ను కరుణాకర్, బర్ల ప్రశాంత్, మాజీ ఎంపిటిసి వడ్డెపెల్లి కృష్ణ, మండల నాయకులు, బత్తిని సునీల్, ప్రభాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్ ఎస్సీసెల్ కార్యదర్శిగా కొడిశాల సుధాకర్

*రఘునాథపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సమితి రఘునాథపల్లి మండల పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గబ్బెట గ్రామానికి చెందిన కొడిశాల సుధాకర్ నియామకం అయ్యారు.



గురువారం నియామకపత్రం అందుకున్న కొడిశాల సుధాకర్ మాట్లాడుతూ తనను ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలో చైతన్య పరుస్తూ పార్టీ భలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు డిఫ్టిరియా ఇంజక్షన్లు

*బచ్చన్నపేట, నవంబర్ 10, ప్రభాతవార్త*

ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండడమే లక్ష్యంగా ప్రతి విద్యార్థికి డిప్టీరియా



ఇంజక్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఏఎన్ఎం సందుల శిరీష తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 15 సంవత్సరాల నుండి 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు డిప్టీరియా ఇంజక్షన్లను వేసినట్లు తెలిపారు. ఈ ఇంజక్షన్ వలన దనుర్వాతం, ఇతర జబ్బులకు ఎంతో దోహదపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమందో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఆశా వర్కర్లు మల్యాల అనురాధ, జరిపోతుల కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి అన్నం అభినందన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*గార్ల, నవంబర్10 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో శుక్రవారం ఉదయం గం10.30ని.లకు ఏర్పాటు చేసిన మండల నివాసి, అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డాక్టర్ అన్నం శ్రీనివాసరావు అభినందన కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని మండల అఖిలపక్షం కమిటి, సన్మాన సన్నాహక కన్వీనర్ బూడిద అరుణ్‌గౌడ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రూపన్ గోవిందరావు గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు అద్యక్షతన జరిగే ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శశాంక, విశిష్ట అతిథిగా జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్, ఆత్మీయఅతిథిగా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాణోత్ హరిసింగ్‌నాయక్, ప్రత్యేక అతిథిగా జిల్లా ఇంటర్‌మిడియేట్ విద్యాశాఖాధికారి సమ్మెట సత్యనారాయణ, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, పసుపులేటి సుజాత, ప్రముఖులు, గౌరవ అతిథులు పాల్గొంటారని తెలిపారు. మండల కేంద్రం శివారున మేళతాళాలు, పూలజల్లుతో ఆత్మీయ ంగా స్వాగతం పలికి అంబేద్కర్‌నగర్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు పురవీధుల గుండా మేళతాళాలు పూలాభిషేకాలతో ప్రదర్శనలతో వైభవంగా స్వాగతం పలకడం జరుగుతుందని ప్రతి ఒక్కరు విధిగా పాల్గొనాలని కోరారు. వివిధ పార్టిల నాయకులు, శ్రేయోభిలాషులు, విద్యావేత్తలు, యువత, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## అయ్యప్ప మాలధారణ స్వాములకు నిత్యఅన్నదానం

*గార్ల, నవంబర్10 ప్రభాతవార్త:*

అయ్యప్ప మాలధారణ ధరించి మణికంటుడి పీఠాన్ని ఏర్పాటు చేసుకొని 41రోజులు నిత ్యం భక్తిశ్రద్దలతో నిష్టగా పూజలుచ చేసే మండల పరిధిలోని అయ్యప్ప స్వాములకు శ్రీధర్మశాస్త్ర సేవాసమితి ట్రస్ట్ ఆద్వర్యంలో మండల



కేంద్రంలోని శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం ఆవరణంలో నిత్యఅన్నదానం కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. భక్తుల సహాయ సహకారాలతో మాలధారణ స్వాములకు నిత్యఅన్న దానం తగ రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తు మూడోసంవత్సరంలో కూడ అయ్యప్ప దీవనలతో నిర్వహిస్తామన్నారు. మండల పరిధిలోని అయ్యప్పలే కాక పనులపై మండల కేంద్రానికి వచ్చే మాలధారణ స్వాములు కూడ భిక్ష చేయవచ్చని, ముందుగా 9908028198 నెంబర్‌కు ఫోన్ చేస్తే సరిపోతుందని సూచించారు. నిత్యఅన్నదానం విజయవంతానికి సహకరిస్తున్న భక్తులకు, వారు కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ యుసేన కమిటి ఆద్వర్యంలో గురువారం అయ్యప్ప మాలధారణ స్వాములకు భిక్షనిర్వహించారని వారు పెర్కొన్నారు.

## టిఆర్ఎస్ఎంఎ మండలాధ్యక్షులుగా కాలునాయక్

*మరిపెడ, నవంబర్ 10, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంలోని గ్లోబల్ కేరళ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ జర్పుల కాలునాయక్‌ను టిఆర్ఎస్ఎంఎ మండలాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె. మీరా హుస్సేన్, కోశాధికారిగా శీలంశెట్టి రవికుమార్‌ను గురువారం టీఆర్ఎస్ఎంఎ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ఎంఎ బలోపేతానికి మా వంతు కృషి చేస్తామన్నారు. మా ఎన్నికకు సహకరించిన వారికి పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నాము.








## వరి, పత్తి పంటలను పరిశీలించిన డీఏఓ

*వెంకటాపూర్, నవంబర్ 10, ప్రభాతవార్త :*

మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మండల వ్యవసాయాధికారి కళ్యాణి ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్ వరి, పత్తి, మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో వచ్చే సుడి దోమ నివారణకు ఇతోఫెన్‌ప్రాక్స్ 2.0 మి.లీ లేక ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. వరి పూత దశలో ఆశించే మానుపండు తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1. మి.లీ లేదా కార్బండిజమ్ 1 గ్రా. లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలని అన్నారు. ప్రత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు ఎసిఫెట్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టు కుమారస్వామి, మండల వ్యవసాయాధికారి ఎం. కళ్యాణి, విస్తరణాధికారులు డి. దయానా, ఎండీ. ఫయాజ్, రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు దళిత బంధు వర్తింపజేయాలి

### ములుగు ఎమ్మెల్యేను కోరిన జర్నలిస్టులు

*ములుగు, నవంబర్ 10, ప్రభాతవార్త :*

ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉండే జర్నలిస్టులకు దళిత బంధు వర్తింజేయాలని కన్నాయిగూడెం మండల జర్నలిస్టులు ములుగు ఎమ్మెల్యే



సీతక్కను కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి జీత భత్యాలు లేకుండా జర్నలిస్టులు ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నారని అన్నారు. అర్హులైన అక్రిడేటెడ్ దళిత జర్నలిస్టులకు దళిత బంధు వర్తింపజేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కన్నాయిగూడెం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుర్గం రాజు, ప్రధాన కార్యదర్శి జనగాం దుర్గారావు, కోశాధికారి సునార్కని మల్లేష్, ఉపాధ్యక్షులు సునార్కనీ శ్యాం, మధు తదితర జర్నలిస్టులు ఉన్నారు.

## ఫోటో గ్రఫీలో నూతన టెక్నాలజీని అలవరుచుకోవాలి

### పోస్టర్ ఆవిష్కరణలో సునీల్ కుమార్

*ఏటూర్‌నాగారం, నవంబర్ 10, ప్రభాతవార్త:*

ఫోటో గ్రఫీ రంగంలో వస్తున్న నూతన టెక్నాలజీని అలవరుచుకోవాలని ఉమ్మడి వరంగల్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గడదాసు సునీల్ కుమార్ అన్నారు. హైదరాబాదులో ఈనెల 18,19, 20వ తేదీలలో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్‌ఫో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమానికి ఏజెన్సీ ప్రాంతంలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటో గ్రాఫర్‌ల సంఘం అధ్యక్షులు చిధిరాల వాసుదేవ్, ప్రధాన కార్యదర్శి లొటపిటల సర్వేశ్వరరావు, ప్రచార కార్యదర్శి సారయ్య, సహాయ కార్యదర్శి సురేష్,బింగి శ్రీనివాస్, కూరపాటి వేణుగోపాల్, కోడెం వివేక్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల భద్రతకు ప్రతిష్టాత్మకంగా పనిచేస్తున్న షీటీం

### ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా

### జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

జిల్లాలో మహిళల భద్రతకు ప్రతిష్టాత్మకంగా షీటీంలు పనిచేస్తున్నాయని ఫిర్యాదుల స్వీకరణకు ప్రజలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం క్యూఆర్ కోడ్ ద్వారా ఉన్న చోట నుండే వేధింపులపై నిమిషాలలో ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో షీటీం, ఏహెచ్‌టియు, భరోసా బృందాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పనిచేస్తున్నాయని కళాశాలలు, పాఠశాలలో చదివే విద్యార్థులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన షీటీంలు ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్నారన్నారు. రద్దీ ప్రాంతాలైన రైల్వే స్టేషన్లు, బస్టాండు, విద్యా సంస్థలు, పరిసర ప్రాంతాలలో షీటీం పోలీసులు మఫ్టీలో ఉంటూ ఆకతాయిలకు చెక్కు పెడుతూ మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలో షీటీం పోలీసుల శాఖ పనితీరుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టటం జరిగిందన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100, 112, సెల్ నెం.98443 18888ని సంప్రదించాలని కోరారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా వైద్యశాఖాధికారి హరీష్ రాజ్

**మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 10, ప్రభాతవార్త:**

విద్యార్థినీ విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యశాఖాధికారి హరీష్ రాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ముత్యాలమ్మగూడెం ప్రభుత్వ గిరిజన బాలికల సంక్షేమ ఉన్నత పాఠశాలలో భారత వికాస్ పరిషత్ మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తహీనత రహిత భారత్ ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎర్రయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ 10 సం॥ల నుండి 17 సం॥ల లోపు గల బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి వారి పూర్తి చిరునామాతో పాటు ఆరోగ్య వివరాలను కూడా నమోదు చేసుకోవాలని కోరారు. ఆడపిల్లలు మంచి ఆహార పద్ధతులను తెలుసుకొని పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర, కృష్ణ, నాగేందర్, ప్రభాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, విశ్వనాథ్, భూపాల్ రెడ్డి, రామకృష్ణ, ప్రకాష్ లోయ, ఏటిడబ్ల్యూవో సత్యవతి, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధు, లబ్ధిదారులు లాభసాటి వ్యాపార యూనిట్స్ ఎంపిక చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ శివలింగయ్య

**జనగామ, నవంబర్ 10, ప్రభాతవార్త**

దళిత బంధు లబ్ధిదారులు లాభసాటి వ్యాపార యూనిట్స్ ఎంపిక చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో దళిత బందు ప్రత్యేక అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజవర్గాలలో (185) యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని అందులో పాలకుర్తి(50) యూనిట్లు, జనగామ(60), స్టేషన్‌ఘన్‌పూర్(75) యూనిట్లు ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. దళిత బందు పథకం ప్రత్యేక అదికారులు, లబ్ధిదారులకు లాభసాటి వ్యాపారం, యూనిట్ల ఎంపిక కోసం ప్రత్యేక కార్యక్రమాలు, శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించాలన్నారు.

లబ్ధిదారులు నైపుణ్యం కలిగిన యూనిట్స్ ఎంపిక చేసుకోవాలని ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వ్యాపార యూనిట్ ఎంచుకుంటే నష్టపోకుండా ఉంటారని ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు నష్టపోకుండా ఉండేందుకు అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రాపుల్‌దేశాయి, రెవిన్యూ డివిజనల్ అధికారి మధుమోహన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి డా.వెంకన్న, డిఆర్‌డీవో జీ.రాంరెడ్డి, జడ్పిసీఈవో వసంత, ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి : కలెక్టర్ కృష్ణ ఆధిత్య

### పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి

### అధికారులతో సమిక్షా సమావేశంలో కలెక్టర్

**మంగపేట నవంబర్10, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని సంబందిత అధికారులు సమన్వయంతో పని చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య పేర్కొన్నారు. మంగపేట మండల ప్రత్యేకాధికారి తుల రవి అధ్యక్షతన సమావేశాన్ని గురువారం మంగపేట మండల కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటూర్‌నాగారం ప్రాజెక్ట్ అధికారి హాజరయ్యారు. మండలంలోని సంబందిత అధికారులతో సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య మాట్లాడారు. గ్రామాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పంచాయితీ కార్యదర్శులు, సంబందిత అధికారులు పరిష్కరించాలని సూచించారు. గ్రామ పంచాయితీలో ప్రజలు స్వంత ఇంటి నిర్మాణం కొరకు గృహానికి అనుమతులు ఇవ్వాలని, పంచాయితీ పోర్టల్‌లో అనుమతులు ఇవ్వాలని, గ్రామ పంచాయితీ అన్ని అనుమతులను ఆన్‌లైన్ లను నమోదు చేసుకున్న 2వారాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మండలంలోని హరితహారంలో బాగంగా మొక్కలను సక్రమంగా పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బృహత్ పల్లె ప్రకృతి వనాలు మల్లూరు, వాగొడ్డుగూడెంలో నూతన బోర్లు వేయడానికి మంజూరు చేశారు. బాలన్నగూడెం గ్రామ పంచాయితీలోని నరేందర్‌రావు పేటలో నూతన అంగన్‌వాడీ సెంటర్ నిర్మాణం కొరకు మండల పరిషత్ కార్యాలయం నిధుల నుండి 7లక్షలు, జిల్లా కలెక్టర్ నిధుల నుండి 5లక్షలు మొత్తం 12లక్షలను కెటాయించారు. ఆర్‌ఓఎఫ్‌ఆర్ పోడు భూముల ధరఖాస్తులు 5028 అప్లైన్డ్ పూర్తి చేయాలని సూచించారు. సీబిఎఫ్ ఫండ్ నుండి రమణక్కపేట సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి గుట్ట రక్షణ కొరకు పెన్సింగ్ కొరకు రూపాయలు 10లక్షలు జారీ చేశారు. బ్రాహ్మణపల్లి ఆశ్రమ పాఠశాలలో అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇచ్చారు. మండలంలోని గ్రామాలల్లో 6సంవత్సరాల పిల్లలు ఎవరైతే పోషకాహార లోపంతో బాదపడుతున్న వారికి ఒక నెలకు సరిపడా పోషకాహారం కిట్స్‌ను అందజేయాల్సిందిగా సీడీపీఓకి ఆదేశాలు జారీ చేశారు. వరి కోతలు సమీపిస్తున్నందున రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా సంబందిత అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి కొండా వెంకయ్య, ఎంపీడిఓ కర్నాటి శ్రీధర్, తహాశీల్దార్ ఎంపెల్లి శ్రీనివాస్, మండల పంచాయితీ అధికారి పి.శ్రీనివాస్ అసిస్టెంట్ ఇంజనీర్లు పాడి వాసు, ఆర్‌డబ్ల్యూఎస్ పీ.యాకన్న, మహ్మద్ షకీల్ పాషా మండల అటవీశాఖ అధికారి, ఏపీఓ, ఎంపీఓ, ఎంజిఎన్, ఆర్ఇజీఎస్ గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్స్ హాజరయ్యారు.





## సర్పంచ్‌లు పిల్లల సామ్ మరియు మామ్ వివరాలు తెలుసుకోవాలి

### అదనపు కలెక్టర్ అభిలాశ అభినవ్

### పిల్లలలో పోషణ నివారణపై అవగాహణ సదస్సు



**కొత్తగూడ నవంబర్ 10 ప్రభాతవార్త**

ఇప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల పిల్లలలో సామ్ మరియు మామ్ వివరాలు సర్పంచ్‌లు,పంచాయితీ కార్యదర్శిలు, ఏఎన్ఎం, ఆశావర్కర్స్, అంగన్‌వాడీ టీచర్స్‌లు తెలుసుకోవాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అభిలాశ అభినవ్ సూచించారు.గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో గూడూరు,కొత్తగూడ,గంగారం సిడిపిఓ అధికారి నీలోఫర్ ఆజ్మీ ఆద్వర్యంలో మండల స్థాయి ఎస్ఎస్ఎఫ్‌పి పిల్లలలో పోషణ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అభిలాశ మాట్లాడుతూ మహిళా,శిశు,దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమం కొరకు ఈ కార్యక్రమం రాష్ట్ర,దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సర్పంచ్‌లు పిల్లలు ఎంతమంది గ్రామాల్లో సామ్ అనగా అతితక్కువ పోషణ కలిగివున్న పిల్లలు,మామ్ అనగా తక్కువ పోషణాలు కల్గివున్న పిల్లలను గుర్తించి వెంటనే శిశు సంక్షేమ శాఖ అధికారులకు తెలుపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల రణదీర్, ఎంపీపీ బానోతు విజయ, జిల్లా వెల్ఫేర్ అధికారి నర్మద, డీఈవో, ఎంఎప్ఓ, ఎంపీడీవో భారతి, ఎంపీవో సత్యనారాయణ,సిడిపిఓ నీలోఫర్ ఆజ్మీ, ఎంఈవో శ్రీదేవి, మండల కోఆర్డినేటర్ గుమ్మడి లక్ష్మినారాయణ, వెంకట్రామ్, మండల అంగన్ వాడీ సూపర్‌వైజర్స్ జ్యోతి, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ చౌరస్తాలో మున్నూరు కాపు భారీ ధర్నా

### కాగడాలతో భారీ నిరసణ – బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

తెలంగాణ రాష్టంలోని మున్నూరు కాపుల ఐక్యతను ఓర్వలేక రాజకీయంగా ఎదుగుతున్న కాపులను అణిచివేసే కుట్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ఇంటిపై ఈడీ, ఐడీ దాడులను నిరసిస్తూ గురువారం సాయంత్రం వరంగల్ నగరంలోని వరంగల్ చౌరస్తాలో మున్నూరుకాపులు ధర్నా నిర్వహించారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని వివిధ మున్నూరుకాపు సంఘాల నాయకులు కాగడాల ప్రదర్శనతో పాటు బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అంతకుముందు నియోజకవర్గంలోని వందలాది మంది మున్నూరుకాపు బిడ్డలు చౌరస్తాకు వచ్చి సుమారు రెండు గంటల పాటు మానవాహారం నిర్వహించి నిరసణ తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ బీజేపి ప్రభుత్వం ఐటీ ఈడీ దాడులు చేయిస్తూ తెలంగాణలోని మున్నూరు కాపు బిడ్డ అయిన గంగుల కమలాకర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్రల ఇండ్లపై దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. మునుగోడులో ఓడిపోయినందుకు జీర్ణించుకోలక మున్నూరుకాపులపై దాడులు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు మున్నూరుకాపు కో ఆర్డినేటర్ పోతు కుమారస్వామి పెంచాల గోపన్న, కేడల జనార్ధన్, కార్పోరేటర్లు సిద్ధం రాజు, సోమిశెట్టి ప్రవీణ్, పల్లం రవి, గందె కల్పన నవీన్, ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్, మున్నూరుకాపు కుల బాంధవులు బండి రమేష్, మర్రి శ్రీనివాస్, గజ్జి గోవర్ధన్, మంద మహేందర్, మల్లేశం బండి చక్రపాణి, కుందారపు రాజేందర్, రవీందర్ బోరిగం నర్సింగం, ఆకుతోట శిరీష్, సుంకరి సంజీవ్, అయ్యప్ప మీరుపెల్లి వినయ్, మీరు పెల్లి రాజు, గాదె శివకుమార్, జారతి రమేష్, అప్ప రాజు, శెట్టి రాజు, పార్వతి కృష్ణంరాజు, సోలా రవి, కోలా జనార్ధన్, గందె నవీన్, ఆనంద్, కర్ర కుమార్, పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**..జిల్లా ప్రధాన న్యాయమూర్తి , న్యాయ సేవాధికారి సంస్థ, చైర్మన్ కె. రాధా దేవి**

*వరంగల్ నవంబర్ 10(ప్రభాతవార్త):*




ఈ నెల 12న ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసేకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్ చైర్మన్ కె. రాధా దేవి అన్నారు. గురువారం వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి యయ్. కృష్ణమూర్తి ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌కు వరంగల్, హన్మకొండ ములుగు, జయశంకర్, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్ జిల్లా కోర్టులకు ఇతర మండలాలలో గల నర్సంపేట, పరకాల, తొర్రూర్ కోర్టులలో నిర్వహించబడుతుంది. కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చు కోవాలని విజ్ఞప్తి చేశారు. రాజీ పడదగు ఎలాంటి కేసులను సైతం ఇరువక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కావున ఈ జాతీయ లోక్ అదాలత్ కక్షి దారులు హాజరై తమతమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. రాజీపడదగు కక్షి దారులు తమ నాయ్యవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని ఈ జాతీమ లోక్ అదాలత్ ను విజయ వంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసులు అది కారులతో, పబ్లిక్ ప్రాసి క్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ,అధి కారులతో, ఇన్సూ రెన్స్ అధికారులతోనూ, న్యాయ్యవాదుల తోనూ, బ్యాంకు, చిటఫండ్ మేనే జర్లతో వేరువేరు సమావేశాలు నిర్వ హించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాం అని తెలి పారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 7855 పెండింగ్ కేసులను పరాష్కరించుటకు సిద్ధముగా ఉన్నామని వీటిలో ఇప్పటి వరకు 7855 కేసుల లోని కక్షిదారులకు నోటిసులు జారీ చేసి రాజీ మార్గా ద్వారా కేసులను పరిష్కరించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి జె. ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి

**..వరంగల్ తూర్పు బజెపి శ్రేణులు**

*వరంగల్ ప్రభాతవార్త నవంబర్ 10*



ఈ నెల12న భూపాలపల్లి జిల్లా రామగుండంలో దేశప్రదాని పాల్గోనే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వరంగల్ తూర్పు బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జి, హుజురాబాద్ ప్రభారి కుసుమ సతీష్ బాబు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రామగుండంలోని ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేయడానికి దేశ ప్రదాని నరేంద్ర మోడి వస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న సభకు రాష్ట్ర నలుమూలలా బిజెపి శ్రేణులు, అభిమానులు కార్యకర్తలు, నాయకులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 1995లో మూత పడ్డ ఎరువుల ప్యాక్టరీని పునఃరుద్ద రించడానికి 2014 మోడీ ప్రభుత్వం అరువేల కోట్లు కేటాయించిందని అన్నారు. 12.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి తెలంగాణలో యూరియా కొరత ఉండకూడదని దానితో పాటు కేంద్ర రైల్వేశాఖ ఆద్వర్యంలో కొత్తగూడెం వయా భద్రాచలం సత్తుపల్లి వరకు నిర్మించిన ఇతర నేషనల్ రైల్వే రమదారులను ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్దిని అడ్డుకోడానికే కెసిఆర్ సి.పి.ఐ, సి.పి.ఎం వామపక్షాల పార్టీల నాయకులతో కుట్ర పన్నడం సిగ్గుచేటు అన్నారు. దేశ అభివృద్ది ప్రదాని నరేంద్రమోడి లక్ష్యమని అలాంటి నాయుకున్ని అడ్డుకోవాలని చూడడం అభివృద్ది అడ్డుకోవడమేనని ఇలాంటి ఆలోచనలు రావడమే అర్దరహితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాద్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునాథ్ రెడ్డి, కలువల త్రిలోక్, పుప్పాల శ్రీను, తమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సదస్సు

**..ప్రోగ్రాం కో ఆర్డినేట్ డా. రాజన్న**

*మామునూర్ నవంబర్ 10(ప్రభాతవార్త):*



ఖిలా వరంగల్ మండలం మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త డా. ఎన్ రాజన్న ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి షెడ్యూల్ కులాల ప్రణాళిక కింద ప్రకృతి వ్యవసాయం పైన రైతులకు అవగాహన సదస్సును ఎర్రబెల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. శాస్త్రవేత్త డా. ఎన్ రాజన్న మాట్లాడుతూ నేల జీవనాభివృద్ధికి ప్రకృతి మనకి ఇచ్చిన దానిని మనం నాశనం చేసుకుంటున్నాము. పురుగు, కలుపు, మందులు, కృత్రిమ ఎరువులు వాడి నేలను, పంటలను, ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నామని అలాగే ఎక్కువ దిగుబడి కొరకు హైబ్రిడ్ విత్తనాలు, కూలీలకు బదులు యంత్రాలు పంట బలంగా పెరగాడానికి ఎరువులు, తెగుళ్ళ నివారణకు పురుగు మందులు వాడి నాశనం చేస్తున్నారు. వ్యవసాయన్ని కాపాడుకోకపోతే రాబోయే తరానికి ఆరోగ్య, ఆహర భద్రత అందించడం సాధ్యం కాదు ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులలో వ్యవసాయన్ని ప్రకృతి విధానంలో తప్పని సరిగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని డా. రాజన్న అన్నారు. ప్రకృతి వ్యసాయంలో వాన పాములు ఆవు పెడ, మూత్రం, గో ఆధారిత మైనటువంటివి ఉపయోగించి పంటలు పండించుకోవాలని సూచించారు. శాస్త్ర వేత్త డాక్టర్లు సౌమ్య, రాజు, మాట్లాడుతూ నేలలో సేంద్రియపు కర్బను నిల్వ, జీవామృతం లాంటి విషయాలు తెలిపారు. ఈ కార్యక్రమంలలో కెవికే శాస్త్రవేత్తలు డాక్టర్ సాయికిరణ్, గ్రామ సర్పంచ్ కవిత, వేలేరు మండల అధికారి రవీందర్, గ్రామ పంచాయితీ సెక్రెటరీ శ్రీకాంత్, వార్డ్ మెంబర్ భాస్కర్ ఎస్సి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కార్తీక మాస సందర్బంగా అయ్యప్ప మాలధారణ

**..బ్రహ్మ శ్రీటి.ఆర్ బాలసుబ్రహ్మణ్యశర్మ**

*వరంగల్ నవంబర్ 10(ప్రభాతవార్త):*



గ్రేటర్ వరంగల్ మహనగరంలో కార్తీక మాసం సందర్భంగా శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప భక్త సేవాశ్రమమం ఆలయంలో అయ్యప్ప మాలధారణలు విరివిగా ప్రారంభం అయ్యాయని బ్రహ్మశ్రీ టి.ఆర్ బాలసుబ్రహ్మణ్యశర్మ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ గురువారం రోజున నిత్య పూజలో మణికంఠుడు ఎంతో అద్భుతముగా విశేషముగా అలంకార పూజలు అందుకున్నాడని అన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఇప్పటికే నగరంలో వందల మంది భక్తులు అధికంగా మాలలు ధరిస్తున్నారని ఈ రోజు మొదటి సారి మాల ధరించే మణికంఠ కుచ్చు స్వాములకు ప్రత్యేకంగా మాల ధరణ జరిగిందని అన్నారు.

# వరంగల్ వార్త

# ప్రభుత్వ పాఠాశాలలో మౌళిక సదుపాయాలు కరువు

**ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్**

*మామునూర్ నవంబర్ 10(ప్రభాతవార్త):*



ప్రభుత్వ పాఠాశాలలో మౌళిక సదుపాయాలు కరువని, మధ్యాహ్నం భోజనానికి సరైన నిధులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్అన్నారు. గురువారం, వరంగల్ దేశాయిపేట లోని ప్రభుత్వ పాఠాశాలను ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠాశాలలో వాతీ చాలని వసతులు ఉండడం చాలా బాధాకరమన్ని అన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, బాత్రూంలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనంకు సరిపడా నిధులు లేకపోవడంతో బిల్లులను సకాలంలో విడుదల చేయక పోవడంతో మధ్యాహ్న భోజన ఖర్చులకు కార్మికులు అప్పులు తెచ్చి మధ్యాహ్న భోజనంకు ఖర్చులు పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి మధ్యాహ్న భోజనం నిధులు పెంచి బిల్లులను సకాలంలో విడుదల చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించి బాత్రూంలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇసంపల్లి సాగర్, ఎఐఎస్ఎఫ్ నాయకులు సురేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం

**..బిఎన్ఆర్ కెఎస్ జిల్లా కన్వీనర్ రాజేందర్**



*మామునూర్ నవంబర్10(ప్రభాతవార్త):*

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం యొక్క రాష్ట్ర వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న ఆదేశానుసారం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ సలహ మేరకు బిఎన్ఆర్‌కెఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ కార్మికుల ఐక్యత, బలోపేతానికి అవసరం రిత్యా నెక్కొండ మండల కమిటి నియమించడం జరిగిందని తెలిపారు. బిఎన్ఆర్‌కెఎస్ మండల కమిటి అధ్యక్షుడు గా బత్తుల శ్రీనివాస్, ఉపధ్యక్షులుగా మంద సురేష్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల గిరిబాబు, కార్యదర్శులుగాఎండి జమిల్, ఆవుల ఎల్లస్వామి, నియమించారు. అ కమిటి అనంతరం శ్రీనివాస్ నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు రాజేందర్ కు కృతజ్ఞత లు తెలుపుతూ మాపై నమ్మకం తో సంఘం లో అవకాశం ఇచ్చిన విధంగా సంఘ నియమాలకు లోబడి నడుచుకుని సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ మల్లం రమేష్‌పటేల్ జిల్లా నాయకులు, కార్మికులు తదిలరులు పాల్గొన్నారు.




## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*రగునాథపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త*

రఘునాథపల్లి మండలంలోని సోమయ్యకుంటతండా గ్రామంలో నూతనంగా జై సేవాలాల్ గ్రామైఖ్య సంఘం ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన కొనుగోలు కేంద్రంను గురువారం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్‌తో కలిసి వైస్ ఎంపిపి గుగులోతు రంగమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. రైతుల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ఏ గ్రేడ్ రూ.2060, సీ గ్రేడ్ రూ.2040 మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని దళారీల చేతుల్లో మోసపోవద్దని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సారయ్య, సర్పంచ్‌లు కేతావత్ పార్వతి, నర్సింహా, గుడి రాంరెడ్డి, ఉపసర్పంచ్ ఈర్యనాయక్, రైతు కోఆర్డినేటర్ రేసు కుమార్, సీసీ సరోజన, వీవోఏ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

*లింగాల గణపురం, నవంబర్ 10, ప్రభాతవార్త*

జడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. లింగాల గణపురం మండలం నవాబుపేటకు చెందిన నాగిళ్ల బద్రి (46) ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందినాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకున్న జడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి సహృదయంతో ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి రూ.5000 కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఆపదలో ప్రజలకు ఉపయోగపడే విదంగా తమ వంతుగా సహాయం చేయడానికి కృషి చేస్తామనీ వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూడిద జయరాజేశ్వర్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, ఎంపీటీసీ తీగల సిద్ధు గౌడ్, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ వర్క్స్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుసి గుంపుల ఆంజనేయులు, టీఆర్ఎస్ నాయకులు నర్సింగ రామకృష్ణ, చింతల వెంకన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెలు వద్దు, నగదు బదిలే ముద్దు

### నగదు బదిలీ రాష్ట్రమంతా అమలు చేయాలి

*జనగాం, నవంబర్ 10, ప్రభాతవార్త*

తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జీఎంపీఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని కురుమ సంఘం కమిటీ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు మోటె దేవేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. వానా కాలం సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా వెటర్నరీ హాస్పిటల్లో సరైన మందులు సిబ్బంది లేక జీవాలకు వైద్యం అందడం లేదని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, జీవాలకు సరిపోను మందులు ప్రభుత్వమే ఉచితంగా పంపిణి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. 50 సంవత్సరాలు నిండిన వారికి గొర్రెల కాపరులకు 3000 రూపాయల పింఛన్ ఇవ్వాలని జనగాం జిల్లాలో ఇంక 5300 మంది గొల్ల కురుమలు రెండో విడుత గొర్రెల పంపిణి కోసం ఐదు సంవత్సరాల నుండి ఎదిరుచూస్తున్నారు. ప్రభుత్వం ఎన్నికల అప్పుడు మాత్రమే హామీలిచ్చి ఎన్నికలు ఐపోయాన తరువాత గొల్ల కురుమల పట్ల ప్రభుత్వం ఓడదాటేదాంక ఓడ దాటినాంక బోడ మల్లయ్య చందంగా చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వంను కూల్చడం కోసం గొల్ల కురుమలు ఐక్యంగా ఉంటారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండల కేంద్రంలోని గొల్లకురుమలకు నగదు బదిలీ ఇవ్వాలని, ఈ నెల 11వ తేది నుండి ఈ నెల 30వ తేది వరకు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి డిసెంబర్ నెలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దూడిమెట్ల సోనాబాబు, మేకల మల్లేష్, ఎక్కల రాజబీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు కన్నెబోయిన బాలరాజు, జిట్టాబోయిన రమేష్, జనగాం టౌన్ అధ్యక్షులు ఉలిగిల్ల చంద్రయ్య, జఫర్‌గడ్ మండల కార్యదర్శి జల్లెల రవి, కొడకండ్ల మండల అధ్యక్షులు మేకల రమేష్, రఘునాథ్‌పల్లి మండల కార్యదర్శి గద్ద రాజు, మద య్యబోయిన నర్సయ్య, వసర్ల ఐలయ్య పాల్గొన్నారు.



## సైబర్ భత్రతపై అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత

### -బచ్చన్నపేట ఎస్ఐ నవీన్‌కుమార్

*బచ్చన్నపేట, నవంబర్ 10, ప్రభాతవార్త*

వరంగల్ పోలీస్ కమీషనర్ తరుణ్‌జోషి, డీసీపీ సీతారాం, పీసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ నాగబాబు ఆదేశాల మేరకు సైబర్ భద్రత, జాతీయ భద్రత, రోడ్డు వాహనాల భద్రతలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నీలం మధు అధ్యక్షతన స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రత, జాతీయ భద్రత గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు ఆన్‌లైన్‌లో మోసాలు జరిగినప్పుడు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తక్కువ ధరలో వస్తువులు, వాహనాలు అమ్మబడునని ఎవరు చెప్పిన నమ్మవద్దన్నారు. మీ బ్యాక్ ఖాతా పాన్ నెంబర్‌ని అప్డేట్ చేసుకోమని వస్తే, మీరు పెద్ద మొత్తంలో ప్రైజ్ మనీ గెలుచుకున్నారని ఇలా అనేక రకాలుగా ప్రస్తుతం మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ మోసాల పట్ల మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఏదైనా సైబర్ నేరం జరిగినప్పుడు వెంటనే 1930కి కాల్ చేయాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సృజన్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఎండి జమాలుద్దిన్, అనిల్‌కుమార్, దీపక్, పాఠశాల హెచ్ఎం, నీలం వేణు, క్లస్టర్ ఇంచార్జి నర్సింహులు, పలు, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.




## మార్కెట్ల అభివృద్ధికి నిధులు విడుదల

*జనగామ ప్రతినిధి, నవంబర్ 10, ప్రభాతవార్త*

జనగామ జిల్లాలోని పలు మార్కెట్ల అభివృద్ధికి కోటి 56 లక్షలను విడుదల చేస్తూ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ బుధవారం జీవో విడుదల చేశారు. ఇందులో భాగంగా జనగామ మార్కెట్ యార్డులోని మెయింటెనెన్స్‌తో పాటు సీసీ రోడ్ల నిర్మాణం కొరకు పది లక్షలు, రఘునాథ్‌పల్లి మండలం ఏఎంసి పరిధిలోని గౌడన్ చుట్టు కంపౌండ్ సీసీ రోడ్డు నిర్మాణాల కొరకు 37 లక్షలు, కుర చ్చపల్లి గ్రామ మార్కెట్ యార్డు అభివృద్ధి కొరకు 40లక్షలు, లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్లా మార్కెట్ యార్డు అభివృద్ధి కొరకు 69 లక్షలు కేటాయిస్తూ మొత్తంగా జిల్లాకు ఒక కోటి 56 లక్షల మంజూరు చేస్తూ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ జీవో విడుదల చేశారు. ఈ మేరకు నిర్మాణ పనులను మొత్తం జనగామ మార్కెటింగ్ శాఖ దగ్గరుండి పర్యవేక్షించి పనులు పూర్తి చేయాలని జీవోలో పేర్కొన్నారు. మార్కెటింగ్ శాఖ అభివృద్ధి కొరకు నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తాటికొండ రాజయ్యలకు, జనగామ మార్కెట్ చైర్ పర్సన్ బాద్దే విజయ, సిద్దిలింగం, లక్ష్మిబాయ్ వ్యవసాయ మార్కెట్ శాఖ సంచాలకులకు, మార్కెటింగ్ డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



## పెయింటర్స్ నూతన మండల కమిటీ ఎన్నిక

*బచ్చన్నపేట, నవంబర్ 10, ప్రభాతవార్త*

బచ్చన్నపేట మండలంలోని పెయింటర్స్ నూతన మండల కమిటీ ఎన్నిక జరిగింది. గురువారం మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల పెయింటర్స్ అందరు సుమారు నలబైకి పూఐగా హాజరై ఈ నూతన కమిటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ కమిటీలోని ప్రతి సభ్యుడు కమిటీ నిబంధనలను పాటించాలని కోరారు. కమిటీలోని ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులుగా మసులుకోవాలని, ఏ సమస్య వచ్చిన పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఉపాధ్యక్షులుగా దేవరకొండ మల్లేష , ప్రధాన కార్యదర్శి పాకాల కొమురయ్య, బుక్ కీపర్‌గా జెరిపోతుల మదు, క్యాషియర్‌గా బెజగం మహేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, కొలుగురి అంజయ్య, సోమారం బిక్షపతి, రామగళ్క మధు, కడప రాజు, మనపల్లి భాస్కర్, బావండ్లపల్లి మహేష్, కొలుగురి శేఖర్, శ్రీపతి ప్రశాంత్, బొట్టు కుమార్, గదెపాక దినేష్, కడుదుల ఆశీర్వాదం పాల్గొన్నారు.



# రైతును రాజు చేయడమే మోడీ లక్ష్యం

**-బిజేపి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్**

**-ప్రధాని సభను విజయవంతం చేయాలని పిలుపు**

*కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త*

ఈనెల 12న పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల కర్మగారం(ఆర్ఎఫ్‌సిఎల్)ను జాతికి అంకితం చేయడానికి వస్తున్నట్లు బిజేపి జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్ తెలిపారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని బిజేపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతును రాజు చేయడమే ప్రధాని మోడీ లక్ష్యమని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలను, రైతులను మోడీ సభకు తరలించాలని సూచించారు. రామగుండంకు ప్రధాని మోడీ మొదటిసారిగా వస్తున్నారని, వేల రూపాయల ఖర్చు ఉన్న యూరియా బస్తా రైతులపై భారం పడకుండా కేవలం రూ.200లకే బిజేపి ప్రభుత్వం సబ్సిడీలో ఇస్తున్నారని తెలిపారు. రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కేసిఆర్ ప్రభుత్వం ఏవిధంగా కూడా మేలు చేయడం లేదని విమర్శించారు. మోడీ వస్తున్న సందర్భంగా కేసిఆర్‌కు ఆహ్వానం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అది పూర్తిగా అవాస్తవం అని అన్నారు. గత నాలుగు రోజుల క్రితం కేంద్రం లేఖను అందించారని, కేసిఆర్ మోడీకి బయపడి ఇలా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మునుగోడులో నైతిక విజయం బిజేపిదేనని, బిజేపికి బయపడి తెరాస ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ఆఖరికి ముఖ్యమంత్రి కూడా ప్రచారం చేయడాన్ని ప్రజలంతా గమనించారన్నారు. ధర్నా చౌక్ ఎత్తివేసిన కేసిఆర్‌కు వామపక్షాలు మద్ధతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ఒంటరిగా బిజేపి పోరాడిందని గుర్తు చేశారు. తెలంగాణలో బిజేపి మరింత బలంగా అయ్యిందని, వచ్చే ఎన్నికల్లో బిజేపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, బిజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పర్తిరెడ్డి హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంఘం బలోపేతమే లక్ష్యంగా పని చేస్తాం

*మొగుళ్ళపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త*



ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ ఐఎన్టీయూసీ 327 సంఘం బలోపేతమే లక్ష్యంగా పని చేస్తామని భూపాలపల్లి డివిజన్ సెక్రెటరీ, ఉపాధ్యక్షుడులుగా నూతనంగా ఎన్నికైన జక్కు రాజేందర్, తిప్పారపు రాజు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎఐఎన్టీయూసి రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, జిల్లా అధ్యక్షులు కట్ల సదయ్య సెక్రెటరీ నిమ్మల మల్లేష్‌లు వీరికి నియమాక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతను అప్పగించిన సంఘం నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని, విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాడుతామని తెలిపారు.

## గంట గులికలు తిని యువకుడు ఆత్మహత్య

*మహముత్తారం, నవంబర్ 10, ప్రభాతవార్త*

మహముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన దండికాల సందీప్(24) అనే యువకుడు విషపు గంట గులికలు తిని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బుధవారం గంట గులికలు తిని సందీప్ ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులు గుర్తించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని 100పడకల ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. 8నెలల క్రితం సందీప్ తండ్రి మృతి చెందడంతో మనస్థాపానికి గురై సందీప్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుని తల్లి సమ్మక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మహేందర్ తెలిపారు.

# రైతుల ఆధీనంలో ఉన్న భూములకు హక్కు పత్రం ఇవ్వాలి

*భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త*

2005కు ముందు రైతుల ఆధీనంలో ఉన్న భూములకు హక్కు పత్రాలను అందజేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, సహాయ కార్యదర్శి దయ్యం వినోద్ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కాటారం మండలం మరిపల్లి, దంతెలపల్లి గ్రామాల రైతులతో కలసి అధికారులకు వినతి పత్రంను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల ఆధీనంలో ఉన్న భూముల విషయంలో ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కేసులు నమోదు చేసి లాక్కున్న భూములలో ప్లాంటేషన్ చేశారని అట్టి భూములను తిరిగి సంబందిత రైతులకు అందజేయాలన్నారు. 30 ఏళ్లుగా సాగు



చేసుకుంటున్న వారిపై 1996లో 118 మందిపై కేసులను పెట్టి జైలుకు పంపించటం జరిగిందని, అటవీ హక్కుల చట్ట ప్రకారం 2008లో హక్కు పత్రాల కోసం ధరఖాస్తు పెట్టుకున్నప్పటికి సర్వే చేయకుండా జాప్యం చేశారన్నారు. 2021 నవంబర్‌లో పోడు సాగుదారులకు పత్రాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించగా ధరఖాస్తు చేసుకున్న వారిని జాబితాలో కలపకుండా తిరిగి అటవీ శాఖ అధికారులు దాడులు చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకయ్య, దయ్యం వెంకటయ్య, పోలం సమ్మయ్య, చింతల సమ్మయ్య, పిట్టల లక్ష్మి, నాలం రామక్క, నాలం లక్ష్మి, పిట్టల రమేష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నర్సింగపూర్ గ్రామ మహిళ కమిటీ ఎన్నిక

**-గ్రామ అధ్యక్షురాలుగా ఒల్లాల విజయ**

*మహముత్తారం, నవంబర్ 10, ప్రభాతవార్త*

టిఆర్ఎస్ పార్టీ నర్సింగపూర్ గ్రామ మహిళ కమిటీని ఎన్నుకున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ–రాకేష్ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలల్లో మహిళ కమిటీలను ఎన్నుకుంటున్నట్లు వారు తెలిపారు.

నర్సింగపూర్ గ్రామ కమిటీ మహిళ అధ్యక్షురాలుగా ఒల్లాల విజయ, ఉపాధ్యక్షురాలుగా గోపిరెడ్డి లక్ష్మి, కుందారపు



లక్ష్మి, తిప్పనపల్లి శైలజ, కన్నెబోయిన రాజేశ్వరి, కార్యదర్శులుగా నద్దునూరి సునీత, లక్కిరెడ్డి సుశీల, ప్రధాన కార్యదర్శిగా నీలం లలిత, కోశాధికారిగా కొర్రాల్ల రాజమ్మ, గుండపు శారధ, ప్రచార కార్యదర్శిగా మంచినీళ్ల సారక్క, హట్కర్ రమ, సంయుక్త కార్యదర్శులుగా సకినాల లక్ష్మి, మీర్జా సఫీయా సుల్తానా, తిప్పనపల్లి స్రవంతి, నీలాల రాజమణిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, డైరెక్టర్ కొర్రాల్ల లక్ష్మారెడ్డి, మండల నాయకులు మీర్జా సోలార్ బేగ్, మహముత్తారం మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వావిల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సతీష్, మహముత్తారం గ్రామశాఖ దొడ్ల రామచంద్రం, పాగే స్వర్ణలత, మహబూబ్‌పల్లి గ్రామశాఖ మహిళ అధ్యక్షురాలు బౌతు సుజాత, ములుగుపల్లి యూత్ అధ్యక్షుడు భూతం మధూకర్, నూకల నరేందర్, వావిల్ల నరేష్, రమేష్, గోక రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు

*రేగొండ, నవంబర్ 10, ప్రభాతవార్త*



ఐదు రోజుల పాటు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటి రెండవ రోజు కూడా అంగరంగం వైభవంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సమర్పించుకున్నారు చిట్యాల సర్కిల్ ఇనెస్పెక్టర్ పులి వెంకట్ ఎస్సై కృష్ణ ప్రసాద్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జయరామారావు తదితరులు అధికారులు నాయకులు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొని వెంకట్వేరుడిని దర్శించుకునే బుగులోని జాతర ఆలయ కమిటీ అధ్యక్షులు కడారి జనార్ధన్ ప్రముఖులకు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలు కప్పి బహుకరించారు.

## మృతుల కుటుంబాలను పరిమర్శించిన

**-సిరికొండ.**

*రేగొండ నవంబర్ 10, ప్రభాతవార్త*



ఇటీవల వివిధ కారాణాలతో మృతి చెందిన కుటుంబాల సభ్యులను పరామరిశ్ంచిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధన చారి రేగొండ మండలంలోని విజయ్యాపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతుకూలీ జక్కుల శ్రీనాధ్, రామగుండలపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి మల్లారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారాణాలను అడిగి తెలుసున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఈర్ల సదానందం మాజీ పిఎస్పిఎస్ అధ్యక్షులు గోపు బిక్షపతి, సీనియర్ నాయకులు లెంకల రాజిరెడ్డి బోయిన వినోద్ కుమార్. ప్రచార కార్యదర్శి వావిలాల రమేష్ గుర్రాల సుమన్‌రెడ్డి, లాంసాని శివ గోపురాంరెడ్డి పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజం కోసం

*మొగుళ్ళపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త*

అవినీతి రహిత సమాజం కోసం స.హ.చ.ట్టం రక్షణ వేదిక పని చేస్తుందని మండల ప్రధాన కార్యదర్శి కమాలాపురం విజేందర్ అన్నారు. ఈ నెల 11 నుండి, 30 వరకు అవినీతి అధికారులను ఏసిబికి పట్టించిన వారికి 20 వేల బహుమతితో పాటు జిల్లా కేంద్రంలో సత్కరించనునట్టు ఒక గురువార ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి చల్ల పరామర్శ

*కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రానికి చెందిన గంట సమ్మయ్య కూతురు అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. గురువారం దశదిన కార్యక్రమానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి హాజరై మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలి ఆత్మశాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారివెంట టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ రాము, గోగుల రాజేష్ తదితరులు ఉన్నారు.




# సేవ చేయటం అదృష్టంగా భావించాలి

## -సింగరేణి జీఎం బి శ్రీనివాసరావు

భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త

సేవ చేయటం అదృష్టంగా భావించాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో 8 ఇంక్లయిన్ కాలనీ కమ్యూనిటి హాల్‌లో గురువారం కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ శిక్షణ కోర్సులను ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిధిగా జీఎం శ్రీనివాసరావు హాజరై కోర్సులను ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంకు గోలేటి, మందమర్రి, భూపాలపల్లి, మందమర్రి, కొత్తగూడెంకు చెందిన స్కౌట్ అండ్ గైడ్స్ హాజరు కాగా జీఎం పతాకావిష్కరణ చేసిన అనంతరం స్కౌట్ జండావందనం గావించి




సర్వమత ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మన దేశంలో కేవలం భారత్ స్కౌట్ అండ్ గైడ్స్‌కు మాత్రమే రాష్ట్రపతి అవార్డు తీసుకునే అవకాశం లభించటం మనందరికి గర్వకారణమన్నారు. ఇలాంటి గొప్ప అవకాశం ఎంతో కష్టపడితే కాని వస్తుందని, ప్రతి ఒక్కరు నిజాయితీతో క్రమశిక్షణతో మంచి అలవాట్లు, విద్యబుద్దులను కలిగి ఉండి చెడు వ్యసనాలు దూరంగా ఉంటే పట్టుదలతో శ్రమిస్తే విజయం సాధిస్తామని అన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని జీఎం కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్, ట్రైనర్ డి సంజీవరావు, ఆనంద్, శక్తిపవార్ పోద్దార్ తదితరులు పాల్గొన్నారు.

# సాధనతో స్వయం సంవృద్ధి సాధన

భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త



వృత్తి విద్యలో నేర్చుకున్న అంశాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తూ స్వయం సంవృద్ధిని సాధించాలని భూపాలపల్లి ఏరియా సేవా అద్యక్షురాలు బి మాధవిశ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని సుభాస్‌కాలనీ పంక్షన్ హాల్‌లో సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో వివిధ కోర్సులలో శిక్షణ పొందిన అభ ్యర్ధులకు నైపుణ్య పరీక్షలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరైన సేవా అద్యక్షురాలు మాట్లాడుతూ శిక్షణ అనంతరం ప్రతి మహిళ స్వయం సంవృద్ధిని సాధించాలని సూచించారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సులను శిక్షణ ఇవ్వటం జరిగిందని అన్నారు. పర్యవేక్షకులుగా శివకుమార్, చంద్రప్రకాష్ హాజరుకాగా లేడిస్ క్లబ్ సెక్రటరి రుద్ర కావ్యవిజయప్రసాద్, సేవా కోఆరి ్డనేటింగ్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్, కో ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, సేవా సెక్రటరి లక్ష్మి హాజరైనట్లు అధికార ప్రతినిధి అజ్మీర

# కమీషనర్‌ను కలసిన గ్రంధాలయ చైర్మన్

భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, కమీషనర్ పూజారి అవినాష్‌ను గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రంను అందజేసి పరిష్కరించాలని కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని జిల్లా గ్రంధాలయం మరింత అభివృద్ధి చేయటం కోసం ఇంటి పన్నులలో ఎనిమిది శాతం గ్రంధాలయ సెస్ 2014-15 నుండి 2022 మార్చి వరకు బకాయిలను విడుదల చేయాలని కోరారు. పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్‌గౌడ్, పిల్లలమర్రిశారదనారాయణ, ఆకుదారిమమత రాజమల్లు, గమల్ల ప్రేమ్ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రికి బహిరంగ లేఖ

కోల్‌బెల్ట్, నవంబర్ 10, ప్రభాతవార్త

తెలంగాణ పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీకి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బహిరంగ లేఖను విడుదల చేసింది. భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సిఎల్‌ను జాతికి అంకితం చేసేందుకు వస్తున్న ప్రధానమంత్రి పలు హామీలను ఇచ్చి నేటి వరకు అమలు చేయకుండా దేశంలోని బొగ్గు పరిశ్రమను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎనిమిదిన్నర ఏండ్లలో దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను ఉల్లంఘించటంతో పాటు సింగరేణి కార్మికులకు 11వ వేజ్‌బోర్డు అమలులో జాప్యం, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాల చెల్లింపు, ఎన్‌టిపిసి, ఆర్ఎఫ్‌సిఎల్, బసంత్‌నగర్ సిమెంట్ ప్యాక్టరీలో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించటంలో విఫలం అయ్యారని ఆరోపించారు. కార్మిక వర్గం ఎదుర్కోంటున్న ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు, పని స్థలాల్లో రక్షణ కరువుతో ప్రమాదాలు సంబవించి మరణాలు, అంగవైకల్యం, చట్ట ప్రకారం ఎక్స్‌గ్రేషియా చెల్లించటం లేదన్నారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటివి మరచి ప్రభుత్వ రంగ సంస్థలను అదాని, అంబానీ వంటి కార్పోరేట్ సంస్థలకు అప్పగించటం జరుగుతుందని విమర్శించారు. పని గంటల పెంపు వంటి అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని గట్టయ్య వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, రాళ్లబండి బాపు, నామాల శ్రీనివాస్, లింగయ్య, లక్ష్మినారాయణ, రవి, శ్రీధర్, నరసయ్య పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు జీఎస్సార్ పరామర్శ

భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని గొర్లవీడు గ్రామంలో ఇటీవల చనిపోయిన దుబాసి మల్లక్క, గుర్రం మల్లయ్య కుటుంబాలను గురువారం భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. అనంతరం చనిపోయిన వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా నాయకులు రాంనేని రవీందర్, రమేష్, సమ్మయ్య, రాజిరెడ్డి, జయపాల్‌నాయక్ పాల్గొన్నారు.

# గ్రంధాలయ సంస్థకు పుస్తకాల బహుకరణ

భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త



55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డి జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా జిల్లా గ్రంధాలయంకు 1000 పుస్తకాలను అందజేశారు. ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జరిగే జాతీయ వారోత్సవాల్లో పుస్తక పాఠక ప్రియులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని ఎంఎల్‌ఏ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కార్యదర్శి శ్రీలత పాల్గొన్నారు.

# ఎంఎల్‌ఏ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలం బావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రేస్ పార్టీకి చెందిన నాయకులు ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో గురువారం చేశారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఏ బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో పోతరవేని అశోక్, తరుణ్, బొడ్డు శ్రీనివాస్, రాకేష్, నర్సయ్య, మనోహర్, అశోక్, సొడలయ్య, గంగుల రాకేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపిపి కళ్లెపు రఘుపతిరావు, పీఏసిఎస్ మాజీ చైర్మన్ మందల విద్యాసాగర్‌రెడ్డి, సర్పంచ్ అంకతి లక్ష్మిజగదీశ్వర్, ఎంపిటీసీ మహిపాల్‌రెడ్డి, రఘుపతి పాల్గొన్నారు.



# గనుల వద్ద కార్మిక సంఘాల నిరసన

భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త

ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ భూపాలపల్లి ఏరియాలోని గనుల వద్ద కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమంను చేపట్టాయి. నల్లబ్యాడ్జీలు ధరించిన ఏఐటియుసి, టీబీజీకేఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1, 5,6,8, ఓసీపీ 02, 03 గనుల వద్ద నిరసన చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం



ప్రభుత ్వరంగ సంస్థలను బహుళ జాతికంపనీలకు బడా పెట్టుబడిదారులకు అప్పగించటం కోసం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. నాలుగు బొగ్గు బ్లాక్‌లను వేలం



వేయటంతో పాటు 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. ప్రధానమంత్రి మోడీ రాకను అడ్డుకోవడానికి గో బ్యాక్ అంటూ కార్మిక సంఘాల నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మాటేటీ శ్రీనివాస్, దోరా ్నల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలి

**- సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ పరికిపండ్ల అశోక్**

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 10, (ప్రభాతవార్త): సమాజంలో ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జాతీయ అవార్డు గ్రహీత సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ పరికిపండ్ల అశోక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ పొదుగు నర్సయ్య అధ్యక్షతన ప్రేరణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని సినిమాలు, సెల్‌ఫోన్లు, క్రికెట్, టివి సీరియల్ లాంటి అవరోధాలను అధిగమించి ముందుకు పోవాలని కోరారు. విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యం చూపితే భవిష్యత్తులో కష్టాలు తప్పవని, అందుకే ప్రతి విద్యార్థి చదువు పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి విశ్రాంతి ఎంపీడీవో గుల్లేపల్లి విద్యాసాగర్, ఉపాధ్యాయులు రాజన్న, హరికిషన్, వీరాస్వామి, బాలాజీ, రవి, రవీందర్, కృష్ణ, బాలు, వెంకన్న, శ్రీనివాస్, విజయలక్ష్మి, రజిత, సుశీల, ధనలక్ష్మి, రాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**కొనసాగుతున్న టిడి వ్యాక్సినేషన్**

జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు వైద్య సిబ్బంది టిడి వ్యాక్సినేషన్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నర్సయ్య, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా కళలను కాపాడుకోవాలి

**- అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 10, (ప్రభాతవార్త): సమాజంలో ప్రతి ఒక్కరు ప్రజా కళలను, సంస్కృతులను కాపాడుకోవాల్సిన కర్తవ్యం మనపై ఉందని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాదవన్న నగర్‌లో కుక్కముడి యాకయ్య అధ్యక్షతన అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య జిల్లా 6వ మహాసభను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళలు ప్రజా కళలుగా ఉండాలని, దొరలకు బానిసలుగా మారకూడదని, నేటి కళలు అధికార పార్టీలకు దాసోహంగా డబ్బులకు, జీవితాలకు అమ్ముడుపోతున్నాయని వాటికి వ్యతిరేకంగా ప్రజా సాంస్కృతిని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారు ఐలయ్య, పుల్లన్న, పద్మ, ఐలయ్య, సహదేవ్, సుధాకర్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.




## కస్తూర్బా ఉపాధ్యాయుల శ్రమ దోపిడీ చేస్తున్న ప్రభుత్వం

**- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బల్లాష్ట రమేష్**

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 10, (ప్రభాతవార్త): కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది గురుకులాలకు ధీటుగా పనిచేస్తున్నప్పటికీ అతి తక్కువ వేతనాలు ఇస్తూ ప్రభుత్వం వారి శ్రమను దోపిడీ చేస్తుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బల్లాష్ట రమేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మన్న కాలనీ ప్రాంతంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించే ధర్నాలతో పాటు 26న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షులు రాచకొండ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి సజ్జనామ విద్యాసాగర్, జి. అనిత, జి. మంజు భార్గవి, కె. శ్రీనివాస్, కె. వెంకటేశ్వర్లు, జి. బాలచందర్, ఎం. బాల్య, బి. ప్రకాష్, భవాని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్తు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 10, (ప్రభాతవార్త): లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, హైద్రాబాద్ కన్నంతరెడ్డి సత్యనారాయణ రెడ్డి వారి ఆధ్వర్యంలో మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నందు ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి చొరవతో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు పుస్తకాలు ఇవ్వడం అభినంద నీయమన్నారు. అదేవిధంగా విద్యార్థులు శ్రద్ధతో కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, ఎ. వెంకట్రామ నర్సయ్య, వి. గురునాధరావు, నరేష్ కుమార్, జి. ఉప్పలయ్య, వి. తిరుపతి, శ్రీనివాస్, సంజీవ, వెంకటేశ్వర్లు, సోమేశ్వర్, సతీష్, శ్రీధర్, కవిత, విద్యార్థులు, పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, నవంబర్10 (ప్రభాతవార్త): మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ది పథకాలను సకాలంలో సద్వినియోగం చేసుకొని అభివృద్దిని సాధించాలని ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అన్నారు. ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించిన రోయ్యపిల్లలను గురువారం గార్ల చెరువులో సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, మత్స్యసంఘం, అధికారులతో కలిసి చెరువులో వదిలారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం మత్స్య శాఖ ఆధ్వర్యంలో అందించిన 1,49,000 నీలకంఠం రోయ్యపిల్లలను చెరువులో వదలడం జరిగిందని, ప్రభుత్వం ప్రతియేటా ఉచితంగా చేపపిల్లలను అందిస్తు మత్స్యకారుల అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల అభివృద్దియే లక్ష్యంగా పనిచేస్తున్నారని, సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ కుమారస్వామి, జిల్లా మత్స్యశాఖ అధికారిణి నాగమణి, మత్స్యశాఖ ఫీల్డ్‌ఆఫీసర్ రాజు, మత్స్యసంఘం జిల్లా అధ్యక్షులు మైసా అశోక్, సంఘం నాయకులు కుంట లక్ష్మీనారాయణ, అంజయ్య, చిరంజీవి, రామకృష్ణ, ఉపేందర్, కోటేష్, కొమరయ్య, అప్పయ్య, వీరేషం, రాము, యాదగిరి, తదితరులున్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా ప్రపంచ సైన్స్ దినోత్సవం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 10, (ప్రభాతవార్త): విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలని మండలంలోని మాధవాపురం గ్రామ పంచాయితీలో జిల్లా పరిషత్ పాఠశాలలో



ప్రధానోపాధ్యాయులు సంక బద్రీనారాయణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని మాధవాపురం గ్రామ పంచాయితీలో జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ ఫేర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన రోజు అని మానవుని మేధస్సు దిశదిశలుగా ఖ్యాతిని సాధించినరోజు అని కొనియాడారు. ఉపాధ్యాయురాలు స్నేహలత మాట్లాడుతూ శాంతి సుస్థిర అభివృద్ది సాధించే దిశగా సైన్స్ అభివృద్ది చెందిందన్నారు. విద్యార్థులకు సైన్స్‌పై మక్కువ పెంచే విధంగా ఉపాధ్యాయులు వ్యాసరచన పోటీలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను పరామర్శించిన మంత్రి సత్యవతి రాథోడ్

మరిపెడ, నవంబర్ 10, (ప్రభాతవార్త): డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఇటీవల మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స అనంతరం హైద్రాబాద్‌లోని గాయత్రి హిల్స్‌లోని



వారి నివాస గృహంలో గురువారం రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శించి ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆందోళన చెందొద్దని, విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. వీరి వెంట ఎంపీ మాలోత్ కవిత, నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు శ్రీరంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో నాన్‌టీచింగ్ పోస్టులకు ఆహ్వానం

మహబూబాబాద్, నవంబర్ 10, (ప్రభాతవార్త): జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీస్ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టును భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడునని జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖాధికారి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను నేటి నుండి ఈ నెల 16వ తేదీ వరకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ మహబూబాబాద్ నందు బయోడేటాతో పాటు తమ విద్యార్హతల నకలు కాపీలను ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు వరకు సమర్పించవలెను. ఇతర వివరాలకు జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ కార్యాలయం సెల్ నెం.79950 57928, 98859 83942ను సంప్రదించగలరు.

# సాయి మందిరానికి పదకొండేళ్లు

## 12న ద్వాదశ వార్షికోత్సవం

*గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త*

ఇద్దరు పోలీసు అధికారుల మస్తిష్కంలో మెరిసిన ఆలోచన ఆచరణరూపం దాల్చి ఇప్పటికి పన్నెండేళ్లు. ఆధ్యాత్మిక చింతనతో మొదలు పెట్టిన కార్యక్రమం విజయవంతంగా పూర్తయి వారిందించిన సేవలకు గుర్తుగా నిలిచింది. అదే గూడూరులోని శ్రీషిరిడి సాయినాథుని మందిరం. ఇద్దరి ప్రయత్నంతో అనేకమంది భాగస్వాములై వారి సహాయ సహకారాలతో రూపుదిద్దుకున్న గూడూరు సాయినాథుడి మందిరానికి పదకొండు వసంతాలు పూర్తయి పన్నెండవ యేడుకు చేరుకుంటున్న క్రమంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పన్నెండేళ్ల క్రితం ఇక్కడ పోలీసు అధికారులుగా పని చేసిన ఇద్దరు సాయి భక్తులు గుడి నిర్మాణానికి పునాది వేయడంతో పాటు సర్వాంగ సుందరంగా సాయినాథుని మందిరం నిర్మించడంలో కృతకృత్యులయ్యారు. ఆనాడు వందలు మొదలుకొని లక్షల రుపాయల వరకు నగదు, స్థలాలు, వస్తు రూపేణా తమ వంతు సాయంగా అందించిన ఎంతోమంది భాగస్వామ్యంతో నిరాటంకమైన గుడిలో అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ సాయినాథుడు నిత్యపూజలు, హారతులు అందుకుంటున్నాడు. ప్రతి సంవత్సరం గురుపూర్ణిమతో పాటు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా ఈ గుడిలో నిర్వహించడం ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తున్నది. ఇందులో భాగంగా ఈనెల 12న కూడా మందిర ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరోజు ఉదయం నుండి బాబా గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసారు. కరపత్రాల రూపంలో ఈ కార్యక్రమాలను ప్రచారం కూడా చేస్తున్నారు. ఉదయం సు ప్రభాత సేవతో మొదలయ్యే వార్షికోత్సవ వేడుకలో బాబాను అలంకరించి మధ్యాహ్నం 12 గంటలకు సర్వదర్శనం నిర్వహించనున్నారు. తీర్థప్రసాదాల వితరణ అనంతరం స్థానికుడు ఏపూరు శ్రీరాంరెడ్డి జ్ఞాపకార్థం ఏపూరు అనిత, మనోజ్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గుడి ప్రాంగణంలో అన్నదాన కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు కమిటి ప్రతినిధులు తెలిపారు. సాయినాథుని విశిష్ట దర్శన కార్యక్రమానికి ముందు విగ్రహానికి భక్తులు పాలాభిషేకాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బాబా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకను విజయవంతం చేయాలని కోరారు.



# లక్ష్మణ్‌తండాలో ఎక్సైజ్ దాడులు

*గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త*



మండలంలోని చిన్నఎల్లాపురం శివారు లక్ష్మణ్‌తండాలో గూడూరు ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో గుడుంబా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సోదాలు జరిపి రహస్యంగా దాచి ఉంచిన 600 లీటర్ల చెక్కెర పానకం ధ్వంసం చేయడంతో పాటు 10 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసు కున్నట్లు ఎక్సైజ్ సిఐ ఎన్.భిక్షపతి తెలిపారు. దాడుల సందర్భంగా నాజీతండాకు చెందిన భూక్య వీరన్నపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో గూడూరు ఎక్సైజ్ ఎస్ఐ జయశ్రీ, హెచ్‌సి బుచ్చయ్య, సుధాకర్ పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# విద్యార్థినులకు డిక్షనరీల పంపిణి

*గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త*



మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ దివంగత మోత్కూరి దేవేందర్‌రావు జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మ ర్రిమిట్ట శివారులో ఆయన నిర్మించిన భవనసముదాయంలో నిర్వహిస్తున్న జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకులం విద్యార్థినులకు ఆంగ్ల డిక్షనరీలు ఉచితంగా పంపిణి చేసారు. తొలుత పొనుగోడులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అనంతరం జెబిపి గురుకులంలో దేవేందర్‌రావు కుమారుడు నితిన్ 100 మంది విద్యార్థినులకు డిక్షనరీలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# శాకాంబరుడిగా శివయ్యకు పూజలు

*గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త*

పవిత్ర కార్తీక మాసోత్సవ వేడుకల్లో భాగంగా గూడూరులోని సనాతన



శివాలయంలో నిత్యపూజలు, అభిషేకాల ప్రక్రియను కొనసాగిస్తున్నారు. కార్తీక పౌర్ణమి వేడుకల తర్వాత ఆకాశదీపావిష్కరణ, పంచహారతుల కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో గురువారం కూడా ఆలయ ప్రాంగణంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం సాయంత్రం ఆకాశదీపావిష్కరణ అనంతరం శివపార్వతులకు ప్రత్యేక పూజలు జరిపి గర్భగుడిలోని శివలింగానికి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శివలింగాన్ని కూరగాయలతో అలంకరించి శాకాంబరుడిగా శివయ్యను భక్తులు కొలుచుకున్నారు. పంచ నాదాలతో మహా నీరాజనం సమర్పించారు.

# చెకుముఖి సంబరాలను విజయవంతం చేయాలి

*కొత్తగూడ నవంబర్ 10 ప్రభాతవార్త*

చెకుముఖి సంబరాలు విజయవంతం చేయాలని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం సురేందర్‌రావు పిలుపునిచ్చారు.గురువారం జన విజ్ఞాన వేదిక మెంబర్‌షిప్ కాంపెయిన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ముఖ్యంగా విద్యార్థులలో మూడా చారాలు రూపుమాపి శాస్త్రీయ వైఖరిని పెంపొందించేందుకు ఎంతగానో కృషి చేస్తుందని,అలాగే ఈ విద్యా సంవత్సరంలో ఈ నెలలో జరుపుకునే చెకుముఖి సంబరాలను విజయవంతం చేయాలని,జేవివి లో సభ్యత్వం తీసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి,సువర్ణపాక సుబ్బారావు, రాకేష్‌శర్మ,రేగ పాపయ్య,లక్ష్మి,దనునరి పాపయ్య,స్వప్న,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.






# ఎహెచ్ఎస్‌లో డిటి వ్యాక్సినేషన్

*గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారంలో నిర్వహిస్తున్న గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు డిటి వ్యాక్సినేషన్ చేసినట్లు హెచ్ఎం గాంగునాయక్ తెలిపారు. పాఠశాలలో వైద్య సిబ్బంది ప్రత్యేక శిబిరం నిర్వహించి టీకాల కార్య క్రమం నిర్వహించారన్నారు. మొత్తం 135 మందికి ఈ వ్యాక్సినేషన్ ఇచ్చినట్లు తెలిపారు.

# చోరిచేసిన నిందితులను అరెస్ట్‌చేసిన పోలీసులు

*గార్ల, నవంబర్10 ప్రభాతవార్త:*

మండల పరిధి కొత్తపోచారం పంచాయితీ పాతపోచారం గ్రామశివారులో ఉన్న పల్లెప్రకృతి వనంలో దొంగతనానికి పాల్పడిన నిందితులను గురువారం



అరెస్ట్ చేసినట్లు ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపారు. పంచాయితీ ఆధ్వర్యంలో పాతపోచారం గ్రామశివారులో నిర్మించిన పల్లెప్రకృతి వనంలో ఇనుపగేటు, కెటిలేట్రాక్, ఫెన్సింగ్ జాలి, కరెంట్ తీగలను గుర్తుతెలియని దొంగలు చోరికి పాల్పడినట్లు ఈనెల5న పంచాయితీ కార్యదర్శి రమేష్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి ధర్యాప్తు చేయడం జరిగిందన్నారు. ధర్యాప్తులో అదేగ్రామానికి చెందిన బయ్యా లక్ష్మీనారాయణ, రేకం నరేంద్ర,లు దొంగతనానికి పాల్పడినట్లు తేలడంతో వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, తదితరులున్నారు.

# మృతిచెందిన భవననిర్మాణ కార్మికుడికి ఘననివాలి

*గార్ల, నవంబర్10 ప్రభాతవార్త:*

మండల పరిధి బుద్దారం పంచాయితీ కంసాలితండా గ్రామానికి చెందిన భవననిర్మాణ కార్మికుడు గుగులోత్ భీమా(58) అనారోగ్యంతో మృతిచెందడంతో సిఐటియు ఆధ్వర్యంలో మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, నాయకులు ఎం.గిరిప్రసాద్, మల్లేషం, లతో కలిసి సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మృతుడు సంఘంలో చురుకైన కార్మికుడని, ఆయన మృతి భవననిర్మాణ సంఘానికి తీరని లోటన్నారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడం బాధాకరమైన విషయమని, మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో బుద్దారం ఉపసర్పంచ్ భాగం లోకేశ్వరావు, సిఐటియు నాయకులు భూక్యహరినాయక్, రేకంశ్రీను, తదితరులున్నారు.



# మినీ టెక్స్‌టైల్స్ పార్క్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జనగామ, నవంబర్ 10, ప్రభాతవార్త**

గురువారం నాడు జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తెలంగాణ పారిశ్రామిక సంస్థ జోనల్ మేనేజర్, సంతోష్‌కుమార్‌లతో కలిసి కొడకండ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే మినీ టెక్స్‌టైల్ పార్క్ ప్రాంతంలో పర్యటించారు. త్వరలోనే శంకుస్థాపన ఉంటుందని అందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా కొడకండ్ల మండలం కేంద్రంలో ఎస్సీ బాలురు వసతి గృహం, దేవరుప్పుల మండలం, పెద్ద మడురు గ్రామంలో యూపిఎస్ పాఠశాలను సందర్శించి తొలిమెట్టు కార్యక్రమంలో పిల్లలకు అందుతున్న విద్య భోధనల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేవరుప్పుల మండల కేంద్రం, సీతారంపురం గ్రామాల్లో ఐకేపి, పీఎసిఎస్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మ్యాచ్చర్ చూసి రైతులకు టోకెన్లు ఇవ్వాలన్నారు. కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి క్రిష్ణవేణి, ఏడీ సర్వే ల్యాండ్, కొండల్‌రెడ్డి, డీఈవో రాము, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకన్న, డీసీఎస్‌వో రోజారాణి, డీఎం సంధ్యారాణి, డీసీవో కిరణ్‌కుమార్, తహసీల్దార్ ఏ.రవీందర్, చంద్రమోహన్, ఎంపిపి బస్వా సావిత్రి, సర్పంచ్ పి.మధు, లింగాల రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా దేవాలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

### పేద బ్రాహ్మణులను ఆదరించింది కేసీఆర్ : జడ్పీ చైర్మన్ సుధీర్



**భీమదేవరపల్లి, ప్రభాతవార్త**

కొత్తకొండ వీరభద్ర దేవాలయ అభివృద్ధి ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. గురువారం అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం గుర్తించని పేద బ్రాహ్మణులను కేసీఆర్ ప్రభుత్వం గుర్తించి ఆదరించిందని గుర్తు చేశారు. వీరభద్ర దేవాలయంకు సీఎం కేసీఆర్ తీసుకురావడంలో ఉప ఎన్నికల వల్ల జాప్యం జరిగిందని వీరభద్ర దేవాయలం రెండు కొట్ల ఆదాయం దాటిన వెంటనే సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే సతీష్ బాబు తప్పకుండా తీసుకొస్తానని మామీ ఇచ్చారు. దేవాలయ ప్రాంతం భవిష్యత్తులో భాగంగా కాలక్షేప మండల పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామితోపాటు కమిటీ సభ్యులను జడ్పీ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పీటీసీ వంగ రవి సర్పంచ్ దూడల ప్రమీల సంపత్ కొత్తకోట ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్ ఆలయ ఈవో కిషన్ రావు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి జిల్లా కో ఆప్షన్ సభ్యులు నవాబ్ పాషా మాజీ ఎంపీపీ సంఘ సంపత్ రైతు సమన్వయ కమిటీ కో ఆర్డినేటర్ ధార్నా శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి కమిటీ సభ్యులు ఎల్తూరి ప్రభాకర్ ఆకుల పద్మిని భూక్య తులసియా మెట్టు సురేంద ర్ బైకన ఎల్లయ్య కొక్కెల ఒదెలు వలబోజు వెంకన్న నాగరబోయిన రవి రంగు రాజయ్య నాగపురి సతీష్ మఠం శ్రీశైలం మాడిశెట్టి సంపత్ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు

# పాటించటం అందరి భాధ్యత

### సింగరేణి జీఎం బి శ్రీనివాసరావు



**భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త**

నాణ్యత ప్రగతికి ప్రామాణికం అని దాని పరిరక్షణ మన అందరి బాధ్యత అని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. నాణ్యత రక్షణ వారోత్సవాలను పురస్కరించుకోని జీఎం కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జీఎం శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేసిన అనంతరం అధికారులు, ఉద్యోగులు నాణ్యత ప్రమాణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ సారధ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణ, ఇతర రంగాల్లో రికార్డులను సృష్టిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. గత 133 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకుందని, ప్రస్తుత పోటీ మార్కెట్‌లో విదేశాల నుండి దిగుమతి అవుతున్న నాణ్యమైన బొగ్గుకు దీటుగా సింగరేణి సంస్థ బొగ్గు నాణ్యత ప్రమాణాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిఎస్ జెన్‌కో, ఏపి జెన్‌కో, ఇలా ఎన్నో విద్యుత్ సంస్థలకు నాణ్యతతో కూడిన బొగ్గును అందజేయటం కోసం ప్రతి ఉద్యోగి పాటుపడాలన్నారు. నాణ్యతతో కూడిన బొగ్గును సరఫరా చేయటం ద్వారా మన బొగ్గుకు ఎల్లప్పుడు గిరాకి ఉంటుందని అన్నారు. నాణ్యతతో కూడిన బొగ్గు సరఫరా, తక్కువ ధరకు విద్యుత్ ఉత్పాదన చేయటం ద్వారా వినియోగదారులపై ఆర్థిక భారం తగ్గి లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, డీజీఎం కవీంద్ర, ఏజీఎం జోతి, జివెల్ ప్రసాద్, ఎన్‌విరావు, కృష్ణప్రసాద్, సురేఖ, అజ్మీర తుకారం, శ్యాంప్రసాద్, యూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, మోటపులుకుల రమేష్ పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో జెడ్పీసీఈవో పర్యటన



**టేకుమట్ల, నవంబర్ 10, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి పెద్దంపల్లి గ్రామాలలోని క్రీడా ప్రాంగణం పల్లె ప్రకృతి వనాలు రోడ్డు కిరివైపులా మొక్కల పెంపకం పనులను జిల్లా పరిషత్ సీఈవో నఘువర్ధన్ పరిశీలించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ భవనం పైన నిర్మిస్తున్న మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని 15వ ఆర్థిక సంఘం నిధులచే చేపట్టపడుతున్న పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాంలోని అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ తరగతిగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి ఎంపిడివో అనిత ఎంపిఓ సురేష్, ఏపివో మాధవి, ఈసీ రాము, టెక్నికల్ అసిస్టెంట్లు మహేందర్ వినీల పంచాయితీ కార్యదర్శులు శారద సురేష్ కార్యాలయ సిబ్బంది సీనియర్, అసిస్టెంట్లు మహేందర్ వీనిల పంచాయితీ కార్యదర్శులు శారద సురేష్, కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, జూనియర్ అసిస్టెంట్లు అమరేందర్ రెడ్డి రామ్మూర్తి టైపిస్ట్ ప్రబాకర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా విద్యాబోధన చేపట్టాలి



**భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త**

ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధనోపకరణాలను ఉపయోగిస్తూ విద్యార్థుల అభ్యసన స్థాయిని గుర్తించి అందుకు అనుగుణంగా ప్రణాళికలతో విద్యాబోధన సాగించాలని జిల్లా అడిషినల్ కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు.

గురువారం జిల్లా కేంద్రంలో మండల అధికారులు, కాంప్లెక్స్ నోడల్ అధికారులు, మండల నోడల్ అధికారులతో మౌళిక భాషా గనిత సామార్ధ్యాల సాధన కార్యక్రమం ప్రాధమిక పాఠశాలల్లో అమలు జరుగుతున్న విధానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి రాష్ట్ర ప్రగతని, విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిదా ్దలని అధికారులకు సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆస్పిరేషనల్ జిల్లాగా కేంద్ర ప్రభుత్వం గుర్తించినందున విద్యారంగంలో చాలా వెనకబడి ఉన్న కారణంగా విద్యారంగంను అత్యున్నత స్థాయికి తీసుకపోవాలన్నారు. 1 నుండి 5వ తరగతి వరకు తొలిమొట్టు కార్యక్రమంను అన్ని పాఠశాలల్లో ఈ సంవత్సరానికి పూర్తి చేయాలని, వెనుకబడిన పిల్లలను గుర్తించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంకు జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్ అధ్యక్షత వహించగా కో ఆర్డినేటర్ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పురుగు మందులు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఒరిజినల్ భూచితో నకిలీవి విక్రయిస్తే డీలర్‌షిప్ లైసెన్సు రద్దు... అధికారులు సూచించిన వాటినే విక్రయించాలి

**సంగెం, నవంబర్ 10, ప్రభాతవార్త**

ఫర్టిలైజర్ షాపులు నిర్వహిస్తున్న యజమానులు నకిలీ పురుగు మందులు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ చంద్ హెచ్చరించారు. సంగెం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ తోపాటు గవిచర్ల గ్రామంలోని వెంకటేశ్వర ఎరువు, పురుగు మందుల షాపు, తిమ్మాపూర్ జైగణేష్ ఎరువుల డిపో షాపులను విజయ్ చందర్ తణిఖీ చేశారు. తణికీలో భాగంగా స్టాక్ రిజిస్టర్స్ బిల్ బుక్స్ పీసీలు క్షుణ్ణంగా పరిశీలించిన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విజయ్ చందర్, మాట్లాడుతూ జిల్లాల మండలాల గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఎరచూపి ఒరిజినల్ భూచితో నకిలీవి విక్రయిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటూ దీంతో పాటు వారి యొక్క డీలర్ షిప్ లైసెన్స్ రద్దు చేస్తామని డీలర్లు నకిలీ కంపెనీలతో లింక్ పెట్టుకొని వారు ఇచ్చే ఆఫర్‌కు పురుగు మందులు లింక్ పెట్టి రైతులను మోసంచేసి ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. తణికీలో భాగంగా సంగెం మండల వ్యవసాయ అధికారి సీహెచ్. యాకయ్య, వివిధ గ్రామాల ఏఓలు



పాల్గొన్నారు.